

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 11 సెప్టెంబర్ 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 211


## మా బొచ్చుకూడా పీకలేవు తోపుదుర్తి!



- మూడేళ్ల నుంచి ఏం పీకగలిగారు?
- ధైర్యానికి మారుపేరు తెలుగుదేశం కేడర్
- నీలాంటి పిచ్చికుక్కలకు సింహాలు భయపడవ్!
- వీధిరౌడీ గాడికి వెయ్యికోట్ల ఆస్తులెలా వచ్చాయి?
- నీ బతుకేంటో అనంతపురంలో గల్లీగల్లీకి తెలుసు
- జీవితమంతా సెటిల్మెంట్లు, దందాల మయమే

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనంతపురం)


రాష్ట్రంలో ప్రధాన సమస్యలనుంచి పక్కదారి పట్టించడానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తమ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ డైరక్షన్‌లో డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారు. అయితే కొడాలి నానిలాంటి బ్రోకర్లతో పదేపదే నాటకమాడితే తన వ్యూహం ప్రజలకు తెలిసిపోతుందని భావించి ఈసారి తాడేపల్లి ప్యాలెస్ సరికొత్త పెంపుడుకుక్కను రంగంలోకి దించింది. దానిపేరే రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

5,6

## విశాఖపై ప్రేమకాదు...

# ఆస్తుల దోపిడీ కుట్ర!

- ప్రజల దృష్టి మళ్లించడానికే ప్రాంతీయ చిచ్చు
- రూ.2లక్షల కోట్ల అమరావతి ఆదాయంతో 175 నియోజకవర్గాల అభివృద్ధి
- వికేంద్రీకరణపై కొంగజపం...
- రూ.12వేలకోట్ల స్థానిక నిధుల స్వాహా



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండ్ కో గత మూడేళ్లలో దోచుకున్నసుమారు రెండులక్షల కోట్ల రూపాయలకు పైగా అక్రమ సంపాదన, అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మూడు రాజధానుల పేరుతో సరికొత్త జగన్నాటకానికి శ్రీకారం చుట్టారు. తమ దోపిడీని కప్పిపుచ్చుకునేందుకు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. రాజ్యాంగ సవరణ చేయనిదే మూడు రాజధానులు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

4

## కొడాలికి అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయి

- అందుకే చంద్రబాబు, లోకేష్ లపై పిచ్చివాగుడు
- ఇలాగే పిచ్చివాగుడు వాగితే తాటతీస్తాం
- అనుచిత వ్యాఖ్యలపై తాడేపల్లి స్టేషన్ లో ఫిర్యాదు

6



**జాతీయం**



## వరిగడ్డి తగులబెట్టకుండా నివారించేందుకు పంజాబ్ చర్యలు

వివరాలు 7వ పేజీలో..

**అంతర్జాతీయం**



## బ్రిటన్ రాజుగా చార్లెస్-3 పట్టాభిషేకం

వివరాలు 8వ పేజీలో..

# మహాపురుషుడి మైలురాళ్లు



## ప్రియదర్శిని జూరాల

మహబూబ్‌నగర్ జిల్లాలోని
1 లక్షా 4 వేల ఎకరాలకు సాగునీరు
అందించడానికి ఏర్పాటు చేసిన
జూరాల ప్రాజెక్టుకు
మొదటి మట్టి గంప ఎత్తి
పనులు ప్రారంభించిన
రైతుబిడ్డ అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## నాడే అభివృద్ధికి ప్రణాళిక

శాసనసభ్యునిగా గెలిచిన
వెంటనే నియోజకవర్గంలో సర్వే
నిర్వహించి గ్రామాల అభివృద్ధి,
కుటుంబాల ఆర్థిక బలోపేతం
కోసం ప్రణాళికలు
రూపొందించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


దేశ సమైక్యతే
మా సిద్ధాంతం.
మా రాష్ట్రాభివృద్ధి,
మా దేశాభివృద్ధి
మా లక్ష్యం.
#100YearsOfNTR #NTRLivesOn


పాదయాత్ర హామీ
ఏమైంది జగన్ మోసపు రెడ్డి?
89
95% హామీల అమలు అంటే ఇదేనా?
తేది : 10-01-2019
స్థలం : శ్రీకాకుళం జిల్లా, ముగింపు సభ
హామీ : రైతుల తరపున ప్రభుత్వమే బీమా ప్రీమియం కడుతుంది.
నేడు
అధర్మంపై యుద్ధమిది
ఇచ్ఛాపురంలో పాదయాత్ర ముగింపు సభలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్
విజయ సంకల్ప ఉత్సవాలు
రైతుల తరపున బీమా
చెల్లిస్తామని హామీ ఇచ్చి
పరిహారం చెల్లించడంలో
జగన్‌రెడ్డి మోసం
మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

## విశాఖపై ప్రేమకాదు...

# ఆస్తుల దోపిడీ కుట్ర!



• ప్రజల దృష్టిమళ్లించడానికే ప్రాంతీయ చిచ్చు • రూ.2లక్షల కోట్ల అమరావతి ఆదాయంతో
• 175 నియోజకవర్గాల అభివృద్ధి • వికేంద్రీకరణపై కొంగజపం...
• రూ.12వేలకోట్ల స్థానిక నిధుల స్వాహా

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండ్ కో గత మూడేళ్లలో దోచుకున్నసుమారు రెండులక్షల కోట్ల రూపాయలకు పైగా అక్రమ సంపాదన, అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మూడు రాజధానుల పేరుతో సరికొత్త జగన్నాటకానికి శ్రీకారం చుట్టారు.తమ దోపిడీని కప్పిపుచ్చుకునేందుకు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చ గొడుతున్నారు. రాజ్యాంగ సవరణ చేయనిదే మూడు రాజధానులు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. పార్లమెంటులో చట్టం ద్వారా అమరావతి రాజధానిగా ఏర్పడిందని జగన్‌రెడ్డికి తెలుసు. అమరావతి రైతులతో రాజధాని నిర్మాణం కోసం చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని రద్దు చేసుకుంటే వారికి నష్టపరిహారంగా సుమారు రూ.2 లక్షల కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. రోజువారీ ఖర్చులకు కూడా డిల్లీ పెద్దలవద్ద దేబిరిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం 2వేల కోట్లు కూడా రాజధానిపై ఖర్చు చేసే పరిస్థితులు లేవు.మూడు రాజధానులు సాధ్యం కాదంటూ న్యాయస్థానాలు తీర్పులు చెప్పిన విషయం జగన్‌రెడ్డికి తెలియంది కాదు. జగన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో సహనేరస్తుడు,ఎ2 విజయసాయిరెడ్డి మూడు రాజధానులు పెట్టడం కుదరదని తెలియడంవల్లే రాజ్యాంగ సవరణ కోరుతూ రాజ్యసభలో ప్రైవేటు బిల్లు పెట్టారు. అయినా మూడురాజధానుల బిల్లునుమరోసారి అసెంబ్లీకి తీసుకురావడం ప్రాంతీయ చిచ్చుపెట్టడానికే.

### 3రాజధానుల నినాదం వెనుక భారీ కుట్ర!

మూడేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన నేరాలు-ఘోరాలు, ధరల పెంపుతో ప్రజలను దోచుకున్న విధానాలు, పెంచిన పన్నులతో ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకే 3రాజధానుల బిల్లును జగన్‌రెడ్డి తీసుకొస్తున్నారు. జగన్‌రెడ్డికి దోచుకోవడం, దాచుకోవడానికి ఏ ప్రాంతాలు లాభసాటిగా ఉంటాయి?అ ప్రాంత ప్రజల దృష్టిని ఎలా మరల్చాలి? తన నిర్ణయాలను వ్యతిరేకించిన వారిని ఎలా హింసించాలి? చీప్ ఆలోచన తప్ప రాష్ట్రాభివృద్ధిపై ఆయనకు అవగాహన లేదు. మూడు రాజధానుల వెనుక విశాఖ భూములు, గనుల దోపిడీ కుట్ర దాగుంది. పరిశ్రమలకు నెలవైన విశాఖలో భూములన్నిటినీ దోచుకోవడం వెనుక అసలు ఎజెండా బాక్సైట్, బీచ్ శాండ్,గనులన్నిటినీ దోచుకుని లక్షల కోట్లను కొల్లగొట్టడం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను విదేశీ కంపెనీకి అతితక్కువ రేటుకు కట్టబెట్టడం.. వాళ్ల దగ్గర్నుండి వేలకోట్ల కమీషన్లు దోచుకోవడం కూడా ఇందులో భాగం. విశాఖకు తలమానికంగా ఉన్న రుషికొండతోపాటు వేలకోట్ల భూములను కొల్లగొట్టడమే జె-గ్యాంగ్ అసలు టార్గెట్.


### ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ఎందుకు పూర్తిచేయలేదు?

ఉత్తరాంధ్రపై ప్రేమను వలకబోస్తున్న జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రకు జీవనాధారమైన "ఉత్తరాంధ్ర-సుజల స్రవంతి"ని ఎందుకు పూర్తిచేయలేదో అక్కడి ప్రజలకు సమాధానం చెప్పాలి. మూడు రాజధానులతోనే అభివృద్ధి అని చెప్పే జగన్‌రెడ్డి ఏపీకి జీవనాడి అయిన పోలవరాన్ని వరదల్లో ముంచి ఎందుకు నాశనం చేస్తున్నారో యావత్ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. విశాఖ రైల్వే జోన్ ను తీసుకురావడానికి ఈ మూడేళ్లలో ఎందుకు ప్రయత్నం చేయలేదు? విశాఖ స్టీల్ ప్లాంటును అమ్మడానికి కేంద్రానికి ఎందుకు సహకరించారు? విశాఖ నుండి లులు వంటి పెట్టుబడిదారులను ఎందుకు తరిమేశారు? ఉత్తరాంధ్ర, రాయల సీమలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఇవ్వాల్సిన నిధులను తీసుకురావడం కోసం ఇప్పటి వరకు ఎందుకు ప్రయత్నం చేయలేదు? ఏపీకి కేంద్రం నుండి విభజన చట్టం ద్వారా న్యాయబద్ధంగా రావాల్సిన హామీలను సాధించడం కోసం కేంద్రాన్ని ఎందుకు నిలదీయలేకపోతున్నారు? భోగాపురం ఎయిర్‌పోర్టు, గిరిజన విశ్వవిద్యాలయాలను ఇప్పటికే పూర్తిచేయాల్సి ఉంది, ఎందుకు పూర్తిచేయలేదు? ఇవన్నీచేయం కుడా అప్పుల కోసం ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెడుతున్నారు. రుషి కొండను కబ్జా చేయడానికి చట్టాల అతిక్రమిస్తూ పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల అసైన్డ్ భూములు 11వేల ఎకరాలు బలవంతంగా దోచుకున్నారు. తిరగబడిన వారిపై రౌడీయిజాన్ని చెలాయిస్తున్నారు. ఇవన్నీ అభివృద్ధి చేసేవాడి లక్షణాలా? దోచుకునేవాడి లక్షణాలా? చైతన్యవంతులైన రాష్ట్రప్రజలు అన్నీగమనిస్తూనే ఉన్నారు.

### జగన్‌రెడ్డి అభివృద్ధికాముకుడు కాదు..

## దోపిడీదొంగ

జగన్‌రెడ్డికి అభివృద్ధి మీద వీసమెత్తు అవగాహన లేదని రాష్ట్ర ప్రజలకు సంవత్సర కాలంలోనే అర్థమైం ది... నేడు అది మరింత బలపడింది. మూడు రాజ ధానులు అనే విషయం రాజధానిని కట్టే దమ్ములేక తీసుకున్న ఒక రాజకీయ ఎత్తుగడ తప్ప, అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయం కాదు. జగన్‌రెడ్డికి నిజంగా మూడు రాజధానులు ఉండాలనే అభిప్రాయం మొదటి నుండి ఉండుంటే... ప్రతిపక్షంలో ఉండగా రాజధాని గా అమరావతిని స్వాగతిస్తున్నాం... మేం అధికారం లోకి వచ్చాక అమరావతిని రాజధానిగా కొనసాగిస్తాం... అమరావతి ఎక్కడికీ కదిలిపోదు అనే వ్యాఖ్యలు చేసేవాడు కాదు. రాజధానిని కట్టే సత్తా లేక మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ... కాలం వెళ్ల బుచ్చుతున్నాడు. ఈ పాపాన్ని ప్రతిపక్షంపై నెట్టేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నాడు. నిజంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని జగన్‌రెడ్డికి ఉంటే అమరావతిలో రాజధాని నిర్మాణాన్ని కొనసాగించేవాడు. జగన్‌రెడ్డి కుట్రపూరిత చర్యలను టీడీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం... ఇది అక్షర సత్యం. జగన్ రెడ్డి అధికారంలో కొనసాగితే ఏపీకి వచ్చేది అధోగ తేనని రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైంది. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యమని ఇప్పటికే రాష్ట్ర ప్రజలు గమనించారు. పిల్లి పాలుతా గుతూ ఎవరూ చూడలేదనుకోవడం ఎంత అవివేకమో... జగన్‌రెడ్డి కుట్రలను రాష్ట్రప్రజలు తెలుసుకోలేరనుకోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం.



# మా బొచ్చుకూడా పీకలేవు తోపుదుర్తి!

- మూడేళ్ల నుంచి ఏం పీకగలిగారు?
- ధైర్యానికి మారుపేరు తెలుగుదేశం కేడర్
- నీలాంటి పిచ్చికుక్కలకు సింహాలు భయపడవ్!
- వీధిరౌడీ గాడికి వెయ్యికోట్ల ఆస్తులెలా వచ్చాయి?
- నీ బతుకేంటో అనంతపురంలో గల్లీగల్లీకి తెలుసు
- జీవితమంతా సెటిల్మెంట్లు, దందాల మయమే



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనంతపురం)

రాష్ట్రంలో ప్రధాన సమస్యలనుంచి పక్కదారి పట్టించడానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తమ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ డైరక్షన్‌లో డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారు. అయితే కొడాలి నానిలాంటి బ్రోకర్లతో పదేపదే నాటకమాడితే తన వ్యూహం ప్రజలకు తెలిసిపోతుందని భావించి ఈసారి తాడేపల్లి ప్యాలెస్ సరికొత్త పెంపుడుకుక్కను రంగంలోకి దించింది. దాని పేరే రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. తాము తలచుకుంటే తెలుగుదేశం నేతలను క్షణాల్లో ఏదో చేస్తామని ఈ వీధిరౌడీ మొరుగుతున్నాడు. మీ దొంగలముఠా నేత జగన్మోహన్‌రెడ్డి వద్ద నుంచి నీలాంటి గల్లీగాడి వరకు గతమూడేళ్లుగా టిడిపి కేడర్‌పై చేస్తున్నది కక్షసాధింపు రాజకీయమే. క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదలకు మారుపేరుతో తెలుగుదేశం కేడర్. అందువల్లే మూడేళ్లుగా నీలాంటి పెంపుడు కుక్కలు,నీ ముఠా నాయకుడు జగన్‌రెడ్డి మా వెంట్రుక కూడా పీకలేకపోయారు. ఇప్పుడు ఏదో కొత్తగా పీకుతానని చెబుతున్నావ్... 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో నీలాంటి పనికిమాలిన వెదవలను ఎంతోమందిని తెలుగుదేశం పార్టీ కేడర్ ఫేస్ చేసింది. తాత్కాలికంగా ఇబ్బంది పెట్టగలిగినా అంతిమ విజయం న్యాయం, ధర్మానిదే. ఒకప్పుడు అనంతపురం వీధుల్లో టీ, కాఫీలకు చీట్లుకొట్టిన నీకు గతమూడేళ్లలో వెయ్యికోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో ముందు సమాధానం చెప్పు. గొంతు పెద్దది చేసి అరిచినంత మాత్రాన వాస్తవాన్ని సమాధి చేయలేరు. ప్రశ్నించే గళాలను అణచివేయలేరు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో తెలుగుదేశం నేతలపై అవాకులు, చెవాకులు పేలుతున్న తోపుదుర్తి బతుకు బండారాన్ని ప్రజల ముందు ఉంచుతున్నాం. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే కాబట్టి ఇటువంటి పనికిమాలిన నేతలు ఏం చేయాలో విజ్ఞులైన అనంతపురం ప్రజలే నిర్ణయించుకోవాల్సి ఉంది.

## హత్యలు, సెటిల్ మెంట్లలో దిట్ట తోపుదుర్తి!

అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేయని నేరమంటూలేదు. 1997లో హైదరాబాద్ నడిబొడ్డున 27 మందిని పొట్టనబెట్టుకున్న జుబ్లీహిల్స్ బాంబ్ బ్లాస్ట్ కేసులో తోపుదుర్తి నిందితుడు. 2009లో సంచలనం సృష్టించిన బెంగుళూరు యాసిడ్ దాడి కేసులో నిందితుడిగా ఉన్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అపట్లో పోలీసులు అరెస్టు చేశారు. మహిళలను వేధించడం... పేదల భూములలాక్కోవడం, జె-ట్యాక్స్ కోసం కాంట్రాక్టర్లకు బెదిరింపులు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక గ్రంథమే అవుతుంది. తర వెన్నంటి ఉన్నవారిని అవసరం తీర్చాక హత మార్చిన కసాయి.

అనంతపురం జిల్లాలో జిల్లాలో నీచత్వానికి మారుపేరు ఈయన. ఎన్నికల ముందు రాజకీయాల కోసం సొంత ఇంటినే అమ్ముకున్నానని చెప్పిన ఈ మేకవన్నె పులి... మూడేళ్ల తిరిగే సరికి సెటిల్మెంట్లు, దందాలు, అసాంఘిక కార్యకలాపాల నిర్వహణతో వెయ్యికోట్ల రూపాయలకు పైగా అక్ర మాస్తులు కూడబెట్టాడు. తోపుదుర్తి దొంగలముఠా దండుపాళ్యం గ్యాంగులను పోలి ఉంటుంది. కరువు సీమ అనంతపురం జిల్లాలో సుమారు 10వేలమందికి ఉపాధి కల్పించిన జాకీ పరిశ్రమ యాజమాన్యాన్ని జె-ట్యాక్స్ కోసం తోపుదుర్తి ముఠా బెదిరించడం ఆ పరిశ్రమ తరలిపోయింది. కురబ సామాజికవర్గానికి చెందిన ఈశ్వరయ్య అనే ప్రధాన అనుచరుడితోపాటు బోయ రాజారాం అనే మరొకర్ని మూడోకంటికి తెలియకుండా హత్యచేయించిన నరరూప రాక్షసుడు. అనంతపురం గుత్తిరోడ్డులో మేడా చంద్రశేఖర్ అనే వ్యక్తిని ఆయన బిల్డింగ్ నుంచి బలవంతంగా గెంటివేసి లాగేసుకున్నారు. బినామీ, సూట్ కేసు కంపెనీలతో జగన్‌రెడ్డి వేలు, లక్షలకోట్లు కొల్లగొడితే... తోపుదుర్తి ఆయనను ఆదర్శంగా తీసుకొని దోపిడీ పర్వాన్ని కొనసాగిస్తున్నారు. రామినేపల్లి అనే గ్రామంలో గోడౌన్ కాంట్రాక్టు తీసుకుని భారీగా అవినీతికి పాల్పడ్డాడు.

## ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బినామీలు

- పరమేశ్వర రెడ్డి - సివిల్ సప్లయిస్ కాంట్రాక్టర్
- రంగారెడ్డి - కందుకూరు గౌడోన్, రామినేపల్లి గౌడోన్ బినామీలు
- తోపుదుర్తి సాయి సిద్ధార్థరెడ్డి - 25 సెంట్లు
- తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి - 25 సెంట్లు
- తోపుదుర్తి ప్రేమ చరణ్ రెడ్డి - 25 సెంట్లు
- బాబు రెడ్డి, చక్రవర్తి రెడ్డి - టమోటా మండీ బినామీలు
- మామిల్లపల్లి అమరనాథ రెడ్డి బి చిగిచర్ల గ్రామంలో 20 ఎకరాల శైవాలయం భూమి కబ్జా
- రాప్తాడు ఎంపిపి భర్త చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి
- రమణారెడ్డి - అలమూరు దగ్గర జగనన్న కాలనీలపనులు
- కాటినేకాలువ జనార్ధన్ రెడ్డి - రియల్ ఎస్టేట్ దందా
- అలమూరు సుబ్బారెడ్డి - రియల్ ఎస్టేట్ దందా
- తోపుదుర్తి మహేష్ రెడ్డి - పాలసముద్రం దగ్గర 200 ఎకరాలు

## పేకాట క్లబ్బుల నిర్వహణలో కొడాలి వారసుడు

తోపుదుర్తి అన్న చందు యథేచ్ఛగా పేకాటక్లబ్బులు నిర్వహిస్తూ భారీగా పాపపు సొమ్మును పోగేస్తున్నారు. తోపుదుర్తి బ్రదర్స్‌కి బెంగుళూరులో కూడా పలు క్లబ్బుల్లో వాటాలు ఉన్నాయి. అమాయకులను యువతను పేకాట, మత్తుపదార్థాలకు బానిసలను చేసి రోడ్డుపడేలా చేస్తున్నారు. పేకాట క్లబ్బుల ద్వారా రోజుకు 10లక్షలరూపాయల అక్రమార్జన చేస్తున్నరు. రాప్తాడు నియోజకవర్గం నుంచి ఇసుక ట్రాక్టర్ గానీ, గ్రావెల్ లోడు కానీ వెళ్లాలంటే టి-టాక్స్ (తోపుదుర్తి) కట్టాల్సిందే. జిల్లాలో ప్రధాన సెటిల్ మెంట్లన్నీ ఈయనే కేంద్రంగానే సాగుతున్నాయి. పెద్దరోగం వచ్చినపుడు పెద్దాసుపత్రికి వెళ్లినట్లుగా కోటిదాటిన సెటిల్ మెంట్లన్నీ ఈయనే సెటిల్ చేస్తారు. ఇలా ఎంతోమంది భూములు లాక్కోవడం, బెదిరించడం నిత్యకృత్యంగా మారింది. ఇతని కన్ను పడిందంటే సాయంత్రానికల్లా తోపుదుర్తి దండుపాళ్యం గ్యాంగ్ వాలిపోతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్స్ వేయాలంటే ఎకరాకు 5లక్షల చొప్పున టి-ట్యాక్స్ కట్టాల్సిందే.

## అడుగడుగునా దోపిడీ పర్వమే!

సివిల్ సప్లైప్ కాంట్రాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బినామీగా ఉండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లయిస్ శాఖలో రింగుమాస్టర్‌గా వ్యవహరిస్తూ భారీఎత్తున రేషన్ బియ్యం కుంభకోణానికి పాల్పడుతున్నారు. పరమేశ్వర్‌రెడ్డి స్టేజ్-1 కాంట్రాక్టర్‌గా బియ్యం లారీలను దారిమళ్లించడంతో ఆయన సంస్థను కొంత కాలం క్రితం బ్లాక్ లిస్టులో కూడా పెట్టారు. తోపుదుర్తి మద్దతుతో కాంట్రాక్ట్ దక్కించుకున్న సాంబశివ లారీ ట్రాన్స్ పోర్టు ద్వారా కర్నాటకకు బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండటంతో చిలమత్తూరు పోలీసులకు దొరికిపోగా, బియ్యం దొంగల తరపున తోపుదుర్తి రంగప్రవేశం చేసి లాబీయింగ్ చేశారు. కోట్లాదిరూపాయల బియ్యాన్ని కర్నాటకకు తరలించిన దొంగలతో తోపుదుర్తికి సన్నిహిత సంబం ధాలు ఉన్నాయి.

తోపుదుర్తి బినామీ పరమేశ్వరరెడ్డికి రాయలసీమలో సంపూర్ణ పోషణ కింద ఇచ్చిన చిక్కీలు, అంగన్‌వాడీ పాలను బ్లాకులో చిక్కిన్ & అంగన్వాడీ పాలను బ్లాకులో అమ్మి సొమ్ము చేసుకున్న చరిత్ర ఉంది. కందుకూరు, జరిగాలపల్లి గౌడోన్లను మార్పు చేసి హమాలీల పొట్టగొట్టారు. జరిగాలపల్లిలోని గౌడోన్‌ను మూయించి రామినేపల్లిలో తోపుదుర్తి బినామీ రామకృష్ణ అనే వ్యక్తికి కాంట్రాక్టు ఇప్పించి అప్పటికే పని చేస్తున్న వారి నోటికాడ కూడు తీశారు.

అనంతపురంలో దాదాపు 10 కోట్లరూపాయల విలువైన స్థలాన్ని తోపుదుర్తి కుమారుడు, సోదరుల కొడుకుల పేర్లతో సొంత సామాజికవర్గం వారినే బెదిరించి 75సెంట్ల స్థలాన్ని రాయించుకున్నారు. తోపుదుర్తి సాయిసిద్దార్ధరెడ్డి (10285/2021 SRO ATP), తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి (6965/2019 SRO ATP), తోపుదుర్తిప్రేమ్ చరణ్ రెడ్డి (10284/2021 SRO ATP) పేర్లతో 25 సెంట్ల చొప్పున అనంతపురం సబ్ రిజిస్టర్ ఆఫీసు ద్వారా రిజిస్టర్ చేయించుకున్నారు.

(మిగతా వివరాలు 6వ పేజీలో)

# కొడాలికి అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయి

- అందుకే చంద్రబాబు, లోకేష్‌లపై పిచ్చివాగుడు
- ఇలాగే పిచ్చివాగుడు వాగితే తాటతీస్తాం
- అనుచిత వ్యాఖ్యలపై తాడేపల్లి స్టేషన్‌లో ఫిర్యాదు

విజయవాడ: తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా, కృష్ణాజిల్లాలకు చెందిన టిడిపి నేతలు పోలీసులకు ఫిర్యాదుచేశారు. శనివారం సాయంత్రం తాడేపల్లి సిఐకి పార్టీనేతలు ఫిర్యాదు అందజేశారు. కేసునమోదుచేసి తక్షణమే కొడాలి నానిపై చర్య తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం స్టేషన్ వెలుపల పార్టీ సీనియర్ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, గద్దే రామ్మోహన్, బుద్దా వెంకన్న, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి మంత్రి కొడాలికి అంతిమఘడియలు సమీపించాయని, అందుకే తమ అధినేతలపై పిచ్చివాగుడు వాగుతున్నాడని అన్నారు. కొడాలి నానికి చంద్రబాబు రాజకీయ భిక్ష పెట్టారు.నారా లోకేశ్ కాలి గోటికి కూడా నాని సరిపోడన్నారు. నానిపై పోలీసులు చర్యలు తీసుకోకపోతే.. పోలీసులపై కూడా ప్రైవేట్ కేసులు వేస్తామని తెలిపారు. కొడాలి నానిని జనం తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. కొడాలి నాని గుడివాడ పరువు తీస్తున్నారని అన్నారు. గూగుల్‌లో హు ఈజ్




420 అని వెతికితే జగన్‌రెడ్డి పేరు వస్తోందని, అటువంటి వ్యక్తుల వద్ద ఉండేవారికి సౌమ్యమైన భాష ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పుడు కూతలు ఆపకపోతే త్వరలో తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. నాని నోరు అదుపులో పెట్టుకోకపోతే తాటతీస్తామని, మంత్రి పదవి పోయినా ఆయనకు సిగ్గు రాలేదన్నారు. తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన నేతల్లో పార్టీ సీనియర్ నేతలు దూండీ రాకేష్, శ్రీరాం తాతయ్య, నాగుల్ మీరా, ముద్రబోయిన వెంకటేశ్వరరావు, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్, లీగల్ సెల్ నేత గూడపాటి లక్ష్మీనారాయణ, వీరంకి వెంకట గురుమూర్తి, టిడిపి నేతలు దొంతి చిన్న, బత్తిన దాసు, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ పైజాన్, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు పేరేపి ఈశ్వర్, ముక్కంటి నారాయణమ్మ, జాస్తి వెంకటేశ్వరరావు, వల్లూరి కిరణ్ పాల్గొన్నారు.



# మా బొచ్చుకూడా పీకలేవు తోపుదుర్తి!

## తోపుదుర్తి సోదరుల అక్రమాల చిట్టా!

- అనంతపురంలో మేడా చంద్రశేఖర్ అనే వ్యక్తికి సంబంధించిన దాదాపు 20 కోట్లు విలువ చేసే బిల్డింగు బలవంతంగా తోపుదుర్తి చందుపేరు మీద రిజిస్టర్ చేయించుకున్నారు. (11197/2020 SRO ATP)
- మామిల్లపల్లిలో 127ఎకరాల భూమిని ఎస్ఆర్ ఇన్ఫ్రా వాళ్ళని బెదిరించి లాక్కున్నారు. మామిల్లపల్లి ఏరియాలో ఈ విషయమై ఎవర్ని అడిగినా చెబుతారు. అదేవిధంగా చెన్నేకొత్తపల్లి మండలంలో తోపుదుర్తి సోదరుల భూదందాలకు అడ్డూ అదుపూలేదు.
- తోపుదుర్తి మరో సోదరుడు రాజారెడ్డి కొంతమంది బినామీలను పెట్టుకొని పాములాయి దగ్గర రింగురోడ్డు వస్తుందని చెప్పి గోవిందరిపల్లి దగ్గర దాదాపు 30 కోట్లు విలువ చేసే 50 ఎకరాల్లో విల్లాలు నిర్మిస్తున్నారు.
- చందు బినామీలు బాబు రెడ్డి, చక్రవర్తి రెడ్డిలు నేతృత్వంలో విచ్చలవిడిగా భూకబ్జాలకు తెరలేపారు.
- తోపుదుర్తి సోదరుడు రాజారెడ్డి సొంతపార్టీకి చెందిన చెందిన నాయకుడు ముక్తాపురం దగ్గర లే ఔట్ వేస్తుంటే 5కోట్లు డిమాండ్ చేయడంతో సెటిల్ మెంట్ చేసుకున్నారు.
- రాప్తాడు నియోజకవర్గ పరిధిలో అప్రూవ్ కానీ లే ఔట్లను ఆహుడా లోపెట్టి రిజిస్ట్రేషన్ కాకుండా చేసి వారితో కోట్ల రూపాయల్లో కప్పం కట్టించుకున్నారు.
- మరూరు టోల్ గేట్ వద్ద రుసుమును పెంచి తోపుదుర్తి ట్యాక్స్ వేస్తూ నెలకు 25 లక్షల రూపాయలను నిర్వాహకుల వద్ద వసూలు చేస్తున్నారు.
- తోపుదుర్తి మహేష్‌రెడ్డి పేరుమీద పాల సముద్రం హైవేలో దాదాపు 200 ఎకరాలు కొనుగోలు చేసి పాస్ బుక్కులను తనవద్దే ఉంచుకున్నాడు.
- టమోటా మార్కెట్‌లో తోపుదుర్తి బావ మరిది బాబు రెడ్డి 40 లక్షలకు వేలంపాడి రైతులపై అధికభారం మోపుతూ కోట్లు దండుకుంటున్నాడు.
- ఆలమూరు దగ్గర యర్రకొండ దగ్గర దాదాపు 84ఎకరాలు కొని.. 50ఎకరాలు అమ్మి తద్వారా వచ్చిన సొమ్ముతో పాల డైరీకి 10 ఎకరాలు కొనుగోలుచేసి వదిన పేరుపై రిజిస్టర్ చేయించుకున్నారు.
- కురుగుంట దగ్గర కోట్ల విలువ జేసే జోస్నీ ఫ్యామిలీ భూమిని తోపుదుర్తి సోదరుడు బలవంతంగా లాక్కున్నాడు.
- కురుగురిట గ్రామానికి చెందిన రైతుల భూమి 15 ఎకరాలను బలవంతంగా లాక్కున్నారు.
- తోపుదుర్తి గ్రామంలో పేదప్రజలకు చెందిన 40 ఎకరాల భూమిని తోపుదుర్తి కుటుంబసభ్యుల పేర్లపై ఆన్‌లైన్ చేసుకొని సొమ్ము చేసుకున్నారు.
- పాల డైరీ కోసం నియోజకవర్గ పరిధిలోని 3800 మందితో 10వేల రూపాయలతో సభ్యత్వం తీసుకొని, వారిలో ఒకర్ని చైర్మన్ చేయకుండా తోపుదుర్తి వదినను చైర్మన్ చేశారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసుకున్న డెయిరీని పూర్తిగా హస్తగతం చేసుకున్నారు.
- రాప్తాడు నియోజకవర్గానికి పేరుకు తోపుదుర్తి ఒక్కడే ఎమ్మెల్యే అయినా వాస్తవానికి ఆయన కుటుంబసభ్యులు అయిదుగురు కూడా డిఫాక్టో ఎమ్మెల్యేలుగా చెలామణి అవుతున్నారు. తోపుదుర్తి సోదరులను నియోజకవర్గంలో అనకొండలుగా జనం పిలుచుకుంటున్నారు.

జాతీయం
NATIONAL NEWS

## బాలుడి కిడ్నాప్ కథ విషాదాంతం

**రూ.20కోట్లు డిమాండ్ చేసిన కిడ్నాపర్లు**

**చివరకు నిర్జన ప్రదేశంలో శవం**

పూణే: పూణె జిల్లాలోని పింప్రి చించ్వాడ్‌లోని హౌసింగ్ సొసైటీ నుంచి గురువారం తప్పిపోయిన ఏడేళ్ల బాలుడి మృతదేహం శనివారం నిర్జన భవనంలో లభ్యమైనట్లు పోలీసు అధికారి తెలిపారు. బాలుడు ఆదిత్య ఒగ్లే హత్యకేసులో ప్రమేయముందన్న ప్రాథమికసాక్ష్యాలతో మంథన్ భోసలే(20),అనికేత్ సమదర్(21)లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.భోసారి ఎంఐడిసి ప్రాంతంలోని నిర్జన భవనంలో చిన్నారిమృతదేహం కనుగొన్నారు.కిడ్నాపర్ భోసలే ఇన్విస్టిగే షన్ దృష్టిని మరల్చడానికి ఒక కూలీ ఫోన్ నుండి పిల్లల తండ్రికి 20కోట్లు కావాలని శుక్రవారం సందేశం పంపాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాలుడి జాడ కోసం పది బృందాలను ఏర్పాటు చేశారు. 20 కోట్లుకావాలని సందేశం పంపిన ఫోన్ నంబ ర్‌ను పోలీసులు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తి సందేశం పంపడానికి దాన్ని ఉపయోగించినట్లు ఫోన్ యజమాని తెలిపారు. తదుపరి విచారణ అరెస్టులకు దారితీసింది. భోసలే, సమదర్ ఈ కేసులో ప్రధాన నిందితులు పోలీసులు తేల్చారు. పింప్రి పోలీస్‌స్టేషన్ అధికారి మాట్లాడుతూ చిన్నారి అరుస్తున్నందున నిందితులు కదులుతున్న కారులో బాలుడిని గొంతు కోసి చంపారని, ఆ తర్వాత వారు భోసారి ఎంఐడిసి ప్రాంతంలోని నిర్జన భవనంలో మృతదేహాన్ని విడిచిపెట్టారని చెప్పారు.



# వరిగడ్డి తగులబెట్టకుండా నివారించేందుకు పంజాబ్ చర్యలు

## కేంద్రం నిధులు నిరాకరించినా లక్షయంత్రాల కొనుగోలు

### ముఖ్యమంత్రి భగవత్ సింగ్ మాన్

చండీగఢ్: పంట అవశేషాలను తగులబెట్టడాన్ని నియంత్రించడానికి నిధులిచ్చేందుకు కేంద్రం నిరాకరించడంతో వరి గడ్డి నిర్వహణ కోసం తన సొంత నిధులతో లక్షకు పైగా యంత్రాలను ప్రవేశపెట్టాలని పంజాబ్ ప్రభుత్వం పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి భగవంత్ మాన్ శనివారం తెలిపారు. మేము ఈ విపత్తు యొక్క ఉమ్మడి తీర్మానాన్ని అందించాం, కానీ మాకు సహాయం చేయడానికి బదులుగా కేంద్రం మమ్మల్ని వెనక్కిలాగింది.

రైతుల శ్రేయస్సు, పర్యావ రణ పరిరక్షణ కోసం మేం చేస్తున్నప్రయత్నాలను కేంద్రం అడ్డుకోలేదని అన్నారు.పంజాబ్‌లో 75లక్షల ఎక రాల్లో వరిసాగు జరుగుతుండగా, ఇందులో 37 లక్షల ఎకరాల్లో రైతులు వరి గడ్డిని కాల్చడం లేదన్నారు. మిగిలిన 38లక్షల ఎకరాల నిర్వహణకు కొన్ని ప్రధాన చర్యలు తీసుకోవాల్సి ఉంది అని మాన్ చెప్పారు. ఇం దు కోసం లక్ష యంత్రాలను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతిరోజూ 8-10ఎకరాల పంట అవశేషాలను నిర్వహించగల సామర్థ్యం ఉన్న ఈ యంత్రాలు పర్యావరణ సమస్యను పరిష్కరిస్తాయని చెప్పారు. పంజాబ్‌ను "క్లీన్, గ్రీన్, కాలుష్య రహితం"గా మార్చాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా ఈ ప్రణాళిక ఉందని మాన్ పేర్కొన్నారు.

# కిందిస్థాయి పోలీసు అధికారులను స్టేషన్‌లో నిర్బంధించిన ఎస్పీ

## బీహార్‌లో సంచలనం సృష్టిస్తున్న సిసి టివి దృశ్యాలు



పాట్నా: బీహార్‌లోని నావెడా పట్టణంలోని ఒక పోలీసు అధికారి ఐదుగురు జూనియర్ అధికారులను లాకప్‌లో ఉంచిన సిసి టివి ఫుటేజీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సెప్టెంబరు 8నాటి ఈ ఘటనకు సంబంధించి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ్ మంగ్లాపై విచారణ జరిపించాలని బీహార్ పోలీస్ అసోసియేషన్-జిల్లా యూనిట్ల సిబ్బంది సంఘం డిమాండ్ చేశాయి. సెక్యూరిటీ కెమెరా ఫుటేజీలో ఐదుగురు పోలీసులు ఉన్నారు. సబ్-ఇన్‌స్పెక్టర్లు శత్రుఘ్న పాశ్వాన్, రామ్రేఖా సింగ్‌తో ఏఎస్‌ఐలు సంతోష్ పాశ్వాన్, సంజయ్ సింగ్, రామేశ్వర్ ఉరాన్, నావెడా నగర్ పోలీస్ స్టేషన్‌లోని లాకప్ లోపల ఉన్నారు.రాత్రి 2గంటల సమయంలో వారిని విడుదల చేశారు. అలాంటిదేమీ జరగలేదని ఆ ప్రాంత పోలీసులకు నేతృత్వం వహిస్తున్న ఎస్పీ మంగ్లా చెప్పారు. అయితే సెప్టెంబరు 8వ తేదీ రాత్రి 9 గంటల ప్రాంతంలో కేసులను సమీక్షించేందుకు ఎస్పీ పోలీసు స్టేషన్‌కు వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కొందరు అధికారుల నిర్లక్ష్యాన్ని గుర్తించిన ఆయన ఆగ్రహం చెంది వారిని లాకప్‌లో ఉంచాలని ఆదేశించారు. నిర్లక్ష్యమేమిటో ఆ వర్గాలు వెల్లడించ లేదు. దీనిపై ఎస్పీ కూడా ఏమీ మాట్లాడలేదు. ఇది కేవలం 'ఫేక్ న్యూస్' అని ఎస్పీ అన్నారు. అయితే ఆ తర్వాత సీసీటీవీ ఫుటేజీ బయటికి వచ్చింది. బీహార్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మృత్యుంజయ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ తాను ఎస్పీతో మాట్లాడేందుకు ప్రయత్నించానని, అయితే ఆయన కాల్ తీసుకోలేదని చెప్పారు. ఎస్పీ చర్యపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ ప్రాంత పోలీసులకు నేతృత్వం వహిస్తున్న ఎస్పీ సీసీటీవీలను తారుమారు చేస్తారనే భయాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. "అతని చర్యలు జూనియర్ అధికారులను ఆందోళనకు గురిచేశాయి" అని మృత్యుంజయ్‌కుమార్ పేర్కొన్నారు.




# అమ్మమ్మ ఆశయాలను గౌరవిస్తా..

## ప్రిన్స్ విలియమ్స్



**లండన్:** తండ్రి కింగ్ చార్లెస్3కి మద్దతు ఇవ్వడం ద్వారా క్వీన్ ఎలిజబెత్ - II మనోభీష్టాన్ని గౌరవిస్తానని ప్రిన్స్ విలియమ్స్ పేర్కొన్నారు. రాణి మరణం తర్వాత కొత్తగా నియమించబడిన ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌గా 40 ఏళ్ల విలియం తన తొలి ప్రకటనలో "గ్రానీ లేని జీవితం యొక్క వాస్తవికతను జీర్ణించుకోవడానికి కొంత సమయం పడుతుంది" అని చెప్పారు. విలియం తన తండ్రి రాజు అయినందున ఇప్పుడు వారసుడిగా మారాడు. విలియం ఇటీవలి సంవత్సరాలలో రాణి వయస్సు, అనారోగ్యం కారణంగా తన భవిష్యత్ పాత్రకు స్పష్టమైన సంకేతంగా మరిన్ని అధికారిక విధులను చేపట్టాడు. 96 సంవత్సరాల వయస్సులో గురువారం మరణించిన రాణిని "అసాధారణ నాయకురాలు" అంటూ ఆమె నిబద్ధతను కొనియాడారు. "ఆమె చారిత్రాత్మక పాలన రాబోయే రోజుల్లో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. 'నేను ఒక అమ్మమ్మను కోల్పోయాను. నేను ఆమెను కోల్పోయినందుకు దుఃఖిస్తున్నాను... ఆమె ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు.





# బ్రిటన్ రాజుగా చార్లెస్-3 పట్టాభిషేకం

**లండన్:** యునైటెడ్ కింగ్‌డమ్ నూతన చక్రవర్తిగా కింగ్ చార్లెస్ - III పట్టాభిషిక్తుడయ్యారు. పురాతన సంప్రదాయం, రాజరికపు వైభవంతో చార్లెస్ పట్టాభిషేకం తొలిసారిగా ప్రత్యక్ష ప్రసారం చేశారు. శనివారం నాడు జరిగిన వేడుక తరువాత లండన్, యుకెలోని ఇతర రాజధాని నగరాలు, స్కాట్లాండ్‌లోని ఎడిన్‌బర్గ్, ఉత్తర ఐర్లాండ్‌లోని బెల్ఫాస్ట్, వేల్స్ లోని కార్డిఫ్‌లో గౌరవసూచకంగా తుపాకీ వందనం చేశారు. క్వీన్ ఎలిజబెత్-II గురువారం మరణించడంతో ఆమె వారసుడిగా చార్లెస్-3 వంశపారంపర్య రాజు అయ్యారు.

ప్రైమ్ మినిస్టర్ లిజ్ ట్రస్, ఐదుగురు మాజీ ప్రధానులతో సహా ప్రస్తుత, మాజీ సీనియర్ బ్రిటీష్ రాజకీయ నాయకులు, సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లోని అలంకరించబడిన స్టేట్ అపార్ట్ మెంట్‌లో ప్రవేశ మండలి సమావేశం కోసం సమావేశమయ్యారు. చక్రవర్తి బాధ్యతలను స్వీకరించినప్పుడు తన తల్లి "స్ఫూర్తిదాయకమైన విధానాలను" అనుసరిస్తానని ప్రతిజ్ఞ చేశాడు.

కొత్త రాజు విలియం అధికారికంగా బాధ్యతలు చేపట్టాక తన తల్లి అంత్యక్రియల రోజును ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించడంతో సహా పలు ఆర్డర్లను ఆమోదించారు. వేడుక జరిగిన కొన్ని గంటల తర్వాత, ప్రిన్స్ హ్యారీ అతని భార్య మేఘన్, ప్రిన్స్ విలియం, ప్రిన్సెస్ కేట్‌లతో కలిసి విండ్సర్ కాజిల్‌లో యువ రాజుల అమ్మమ్మ గౌరవార్థం ప్రజలు వదిలి పెట్టిన పూల నివాళుల సముద్రాన్ని వీక్షించారు.

రాణి మరణం తర్వాత ఇద్దరు జంటలు బహిరంగంగా కనిపించడం ఇదే తొలిసారి. యువ రాజులు, వారి భార్యలు కరచాలనం చేయడం ప్రజలతో మాట్లాడటం కనిపించింది.

# అమ్మమ్మకు నివాళులర్పించిన ప్రిన్స్ సోదరులు

**లండన్:** వైవాహిక జీవితంలో విభేదాలతో వేర్వేరుగా ఉంటున్న ప్రిన్స్ విలియం, ప్రిన్స్ హ్యారీ, వారి భార్యలు కేట్, మేఘన్, క్వీన్‌లు ఎలిజబెత్-IIకు పుష్ప నివాళులు అర్పించేందుకు శనివారం తిరిగి కలుసుకున్నారు. 96వ ఏట గురువారం రాణి మరణించినప్పటి నుండి విండ్సర్ కాజిల్ గేట్‌ల వద్ద మిగిలి ఉన్న పువ్వుల పక్కన రోధిస్తున్న నల్లని దుస్తులు ధరించిన ఇద్దరు జంటలు కలిసి కనిపించారు. ప్రిన్స్ విలియం, ప్రిన్స్ హ్యారీ, కేట్, మేఘన్‌లు ఒకప్పుడు "ది ఫ్యాబ్ ఫోర్" అని పేరొందారు. వారు కలిసిమెలసి ఉండి కొత్తతరానికి రాచరికం ప్రతినిధులుగా ఉంటారని బ్రిటన్ ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

2018లో విండ్సర్‌లో మిక్స్ - రేస్ అమెరికన్ టెలివిజన్ నటి మేఘన్‌తో బ్రిటిష్ ఆర్మీ మాజీ కెప్టెన్ హ్యారీ వివాహం జరిగిన వెంటనే వారి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. గురువారం రాణి మరణించే వరకు హ్యారీ, మేఘన్ విజిల్-స్టాప్ టూర్‌లో ఉన్నారు. వారు ఇప్పుడు సెప్టెంబర్ 19 వరకు లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ ఎబేలో రాణి అంత్యక్రియల కోసం బసచేస్తారని భావిస్తున్నారు.



# మహాపాదయాత్రను అడ్డుకుంటే ప్రజలు క్షమించరు

◆ రైతులకు ఉత్తరాంధ్ర ప్రజలు బ్రహ్మరథం పడతారు
◆ మాజీ మంత్రి కేఎస్ జవహర్

అమరావతి: రాజధానికి భూములిచ్చిన అమరావతి రైతులు చేపట్టిన మహాపాదయాత్రను అడ్డుకోవాలని చూస్తే ప్రజలు క్షమించరని మాజీ మంత్రి కేఎస్ జవహర్ పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్‌భవన్ నుంచి శనివారం జూమ్ ద్వారా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జగన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు అమరావతి రాజధానిగా ఉండాలని చెప్పి మాటమార్చారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టకూడదు అనిచెప్పి స్వయంగా చిచ్చు పెడుతున్నారు. అమరావతి రైతుల త్యాగాన్ని ఘనంగా పొగిడిన జగన్‌రెడ్డి నేడు అమరావతి రైతుల పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నాడు. మూడు రాజధానుల ముచ్చట తెచ్చి అమరావతిలో పెట్టిన కుంపటిని ఆర్పే ప్రయత్నం చేయడంలేదు. సీఆర్డీఏ పరిధిని కుంచించి మున్సిపాలిటీ చేసే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. విలేకరుల సమావేశంలో జవహర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## 600మందికి రక్షణ కల్పించలేరా?

అమరావతి రాజధాని ఆరునెలల్లో పూర్తిచేయాలని హైకోర్టు చెప్పినా నేటికి పనులు మొదలు పెట్టలేదు. రాజధాని నిర్మాణం చేపట్టాలంటే 6 నెలల్లో పనులు పూర్తి చేయలేమని, 60 నెలలు పడుతుందని చేతులెత్తేశారు. రైతుల కౌలు, అభివృద్ధి విషయంలో మోసం చేశారు. అమరావతి నుంచి అరసవెల్లి దేవస్థానానికి పాదయాత్రగా రైతులు వెళ్లాలనుకుంటే ఇది పాదయాత్ర కాదు దండయాత్ర అని వైసీపీ మంత్రులు మాట్లాడటం బాధాకరం. 29వేలమంది తరపున 600మంది రైతులు పాదయాత్ర చేయబోతున్నారు. వాళ్లకి రక్షణ కల్పించలేని పరిస్థితులలో జగన్‌రెడ్డి ఉన్నాడు. జగన్‌రెడ్డి తాబేదారులు కొడాలి నాని, అమరనాథ్, అప్పలరాజులు అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారు. విశాఖపట్నంలో వీళ్లు అనేక భూములు దోచేశారు. రుషికొండ, ఇతర ప్రాంతంలో భూకబ్జా చేసినప్పుడు జరిగిన దండ యాత్రలు వారు గుర్తుకు తెచ్చుకోవాలి. అమరావతి కోసం తమ భూములను త్యాగం చేసిన వారు పాదయాత్ర చేస్తుంటే దండయాత్ర ఎలా అవుతుందో జగన్ చెప్పాలి.



## కొడాలి నాని ఒక పిచ్చికుక్క!

చంద్రబాబు నాయుడు నిధుల సేకరణ కోసం భిక్షాటన చేపిస్తున్నారన్న కొడాలి నానిది నోరు కాదు తాటిమట్ట. చంద్రబాబు నాయుడు చెప్పినట్టు కుక్క మనల్ని కరిచిందని కుక్కని మనం కరవలేం. కొడాలి నానికి జ్ఞానం, విజ్ఞత లేవు. అతని గురించి మాట్లాడక పోవడమే మంచిది. సీదిరి అప్పలరాజు తన నియోజకవర్గంలోని మహిళల పట్ల ఎలా ప్రవర్తించాడో అందరికి తెలుసు. అమరనాథ్ కి తిట్టడం కంటే తిట్టించు కోవడం అలవాటు. విశాఖపట్నం ఏ విధంగా కబ్జాకి గురయిందంటే అతడి వల్లనే. అక్కడి ఫ్యాక్టరీల కాలుష్యం వల్ల ప్రజలు తమ ప్రాణాలను నష్టపోతున్నారు. కాలుష్యనివారణపై శ్రద్ధచూపని వ్యక్తి అమరనాథ్. అన్నం పెట్టే రైతులను ఏవిధంగా గౌరవించాలో ఉత్తరాంధ్ర ప్రజలకు తెలుసు. రాయలసీమకు న్యాయ రాజధాని వస్తుందని.. దాన్ని అడ్డుకుంటున్నారని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. అమరావతి రైతులను రాయలసీమ రైతాంగం పూల పాన్పుపై నడిపించడం చూశాం. 12వ తేదీన జరిగే మహా పాదయాత్రలో తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జిల్లాలవాసులు రైతులకి బ్రహ్మరథం పట్టబోతున్నారు. దానికి భయపడే వైసీపీ నాయకులు ఈవిధంగా మాట్లాడుతున్నారు. జగన్‌రెడ్డివి అనాలోచిత నిర్ణయాలని ఒప్పుకోవాలి.

## అమరావతిపై నాడు ఏం మాట్లాడారు?

అమరావతి గురించి అసెంబ్లీలో మాట్లాడిన విషయాలు గుర్తుకు తెచ్చుకోవాలి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు పాదయాత్ర చేరే వరకు ప్రజలు వెన్నంటే ఉంటారు, ఎన్ని అడ్డంకులు వచ్చిన ఏపార్టీకి సంబంధంలేని అమరావతి రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. రైతులు చేపట్టిన మహాపాదయాత్రకు వణికిపోయి నేడు మాట్లాడుతున్నారు. జగన్‌రెడ్డివి అనాలోచిత నిర్ణయాలు అనిఒప్పుకోవాలి. ఆరోజు అసెంబ్లీలో అమరావతి గురించి మాట్లాడిన తీరు తప్పు అని ఒప్పుకోండి. సీపీఎస్ వి అనాలోచిత నిర్ణయాలని ఒప్పుకున్నట్లే అమరావతి విషయాన్ని కూడా ఒప్పుకోవాలి.

## భారతిరెడ్డిని కాపాడటానికే ఎదురుదాడి

చంద్రబాబునాయుడుకు ఒకప్పుడు రెండు ఎకరాలు ఉందని మాట్లాడుతున్నారు. రెండెకరాల పొలంతో కోట్లు సంపాదించినవారు లేరా? చంద్రబాబు కుటుంబం కష్టపడి హెరిటేజ్‌ను అభివృద్ధి చేసుకున్నారు. లిక్కర్‌స్కామ్‌లో ఉన్న భారతిరెడ్డిని కాపాడటానికే భువనేశ్వరి, బ్రాహ్మణిలను ఉచ్చులోకి లాగుతున్నారు. తప్పు చేయకపోతే మీ సచ్ఛీలతను నిరూపించుకోవాలి. లక్ష్మీపార్వతి అనవసర విషయాలు మాట్లాడి జనంలో ఉన్న విలువను పోగొట్టుకోవద్దు. ప్రతి వ్యక్తి అమరావతి రైతులు చేపట్టే మహాపాదయాత్రకు మద్దతుగా నిలవాలని మాజీ మంత్రి కేఎస్ జవహర్ పిలుపునిచ్చారు.

# గుడివాడ వీధుల్లో బట్టలూడదీసి కొట్టేరోజులు దగ్గర్లోనే!

రెండుసార్లు టిక్కెటిచ్చినా విశ్వాసం లేని కుక్క కొడాలి

టిడిపినేతలు గురుమూర్తి, బత్తిన దాస్

మచిలీపట్నం: ఒక ముఖ్యమంత్రికి మనుమడు మరో ముఖ్యమంత్రికి కుమారుడైన నారా లోకేష్‌ని నీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే గుడివాడ ప్రజలు బట్టలు ఊడదీసి కొట్టే రోజు వస్తుందని రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణాజిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తీవ్రంగా హెచ్చరించారు. గూగుల్లోకి వెళ్లి 420 అనికొడితే మీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి పేరు వస్తుందని, మీరు మీనాయకుడు 420 అని ప్రపంచం మొత్తం తెలుసని వారు దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ అధినేత, జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను గురుమూర్తి, బత్తిన దాస్ తీవ్రంగా ఖండించారు. వెన్నుపోటు శవ రాజకీయాల పునాదుల మీద పుట్టినపార్టీ వైయస్సార్సిపిపార్టీ అని కొడాలి నాని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. శనివారం నాడు మచిలీపట్నం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరులసమావేశంలో వారు మాట్లాడుతూ తండ్రిశవం పక్కనపెట్టుకుని ముఖ్యమంత్రి పదవోసం సంతకాలు చేయించి కాంగ్రెస్‌పార్టీకి, కన్న తండ్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి సిద్ధాంతానికి వెన్నుపోటు పొడిచింది జగన్మోహన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు.

**అధికారం కోసం బాబాయిని హత్యచేయించిన ఘనుడు**

ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడుసొంత బాబాయి వివేకానందరెడ్డిని అధికారం కోసం, ముఖ్యమంత్రి పదవి కాంక్షతో హత్య చేయించి, ఆ నేరాన్ని చంద్రబాబు నాయుడుపై మోపి, మీ సాక్షి పేపర్లో నారాసుర రక్త చరిత్ర అని అడ్డగోలు రాతల రాయించిన మాట వాస్తవం కాదా? అని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సిబిఐ విచారణ వద్దని సొంత చెల్లెల్ని నడిరోడ్డుపై నెట్టి, సొంత చెల్లికి కుటుంబానికి వెన్నుపోటు పొడిచిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా తల్లిని చెల్లిని తన ప్రాపకం కోసం వాడుకుని లబ్ధి పొంది అధికారంలోకి రాగానే వారికి నిజమైన వెన్నుపోటు పొడిచింది ఎవరో చెప్పకనే చెప్పక్కర్లేదని అన్నారు. కొడాలి నానికి విశ్వాసం లేని కుక్క అంటూ చంద్రబాబు నాయుడు రెండు పర్యాయాలు బీఫామ్ ఇచ్చి తెలుగుదేశం జెండాపై అసెంబ్లీ పంపిస్తే తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడిచిన మోసగాడని అన్నారు.



# చంద్రబాబుపై కేసు కొట్టేయడం వైసీపీకి చెంపపెట్టు

## జగన్‌రెడ్డి శిఖండిలా లక్ష్మీపార్వతిని ప్రయోగిస్తున్నారు / టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు

అమరావతి: చంద్రబాబు ఆస్తులపై లక్ష్మీపార్వతి వేసిన కేసు కొట్టేయడం వైసీపీకి చెంపపెట్టు అని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు అక్రమ ఆస్తులు కలిగిఉన్నారని లక్ష్మీపార్వతి సుప్రీం కోర్టులో పిటీషన్ వేసి భంగపడ్డారని అన్నారు. ఎన్టీ రామారావు యజ్ఞాన్ని పాడుచేయడానికి వచ్చిన క్షుద్ర స్త్రీ లక్ష్మీపార్వతి. ఎన్టీరామారావు, చంద్రబాబు లు చరిత్రకారులైతే జగన్, లక్ష్మీపార్వతి లాంటివారు చరిత్రహీనులు. చంద్రబాబు ప్రజా వేదికను నిర్మించి చరిత్రకారుడైతే.. జగన్ ప్రజావేదికను కూల్చి చరిత్ర హీనుడయ్యాడని దుయ్యబట్టారు. ఎన్టీరామారావుపై మచ్చతేవాలని చూసిన లక్ష్మీపార్వతిని అడ్డుకున్న చంద్రబాబుపై విషం చిమ్ముతోంది.

గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లక్ష్మీపార్వతిని దుష్టకార్యాలకు వాడుకు నేందుకు తయారుచేశారు. జగన్, లక్ష్మీపార్వతి లాంటి వారు చరిత్రహీనులుగా చరిత్రపుటల్లో నిలిచిపోతార న్నది నగ్నసత్యం. ఎన్టీరామారావు ఒక యుగపురుష డు. చరిత్రకారుల జాబితా నుంచి ఆయనను తొలగిం చాలని ప్రయత్నించారు. ఎన్ని ఎత్తుగడలు వేసినా యుగపురుషుడి చరిత్రను మర్చిపోయాలా చేయలేరు. చంద్రబాబు నాయుడును చరిత్రకారుడిగా ప్రజలంద రూ చెప్పుకుంటారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి కష్టపడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు.. నందమూరి తారక రామారావే చంద్రబాబు ప్రతిభని గుర్తించి స్వయంగా తన కుమార్తెను ఇచ్చి అల్లుడిగా చేసుకున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో మాణిక్యరావు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!



### వ్యవస్థలను భ్రష్టుపట్టించిన జగన్ రెడ్డి!

రాష్ట్రంలోని వ్యవస్థలను అడ్డం పెట్టుకొని జగన్ దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. అధికార దాహంతో తండ్రిని, తండ్రి పదవులను అడ్డం పెట్టుకొని లక్షకోట్లు అక్రమంగా సంపాదించారు. రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా ప్రజల వినతులు స్వీకరించడానికి ప్రజా వేదికను నిర్మించిన చంద్రబాబు చరిత్ర కారుడయ్యారు. ప్రజావేదికను తన అధికారంతో కూల్చి చరిత్ర హీనుడుగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారు. ఆడవాళ్లని అడ్డం పెట్టుకొని రాజకీయంగా ఎదగాలనుకునే వ్యక్తి జగన్. చంద్రబాబునాయుడును అనరాని మాటలన్న కొడాలి నాని తన నిజజీవితంలో ఒకసారి తొంగి చూసుకోవాలి. కొడాలి నానీ లాంటి వెధవల సంస్కృతి చరిత్రహీనురాలైన లక్ష్మీపార్వతి అనే క్షుద్ర స్త్రీ నుంచి వచ్చింది. పశువుల కంటే హీనంగా కొడాలి నానీ వ్యవహరిస్తుంటాడు. ఒక పశువులా బరితెగించి కొడాలి నాని మాట్లాడుతున్నాడు. అతని మాటలు విన్న వారు ఎంతో ఆవేదన చెందుతున్నారు. సుప్రీం కోర్టే కేసు కొట్టేసిన తర్వాత కూడా లక్ష్మీపార్వతి సిగ్గు లేకుండా పిచ్చి ప్రేలాపన పేలుతోంది. నాడు లక్ష్మీపార్వతి రాజశేఖర్‌రెడ్డి వద్ద డబ్బులు తీసుకొని ఎన్టీరామారావు జీవితంలో మచ్చ తేవడానికి ప్రయత్నించింది. నేడు రాజశేఖర్‌రెడ్డి కొడుకు జగన్‌రెడ్డి దగ్గర డబ్బులు తీసుకొని శిఖండి మాదిరి చంద్రబాబు జీవితంలో మచ్చ తేవాలనే ప్రయత్నచేశారు. దానికి సుప్రీం కోర్టు చెంప దెబ్బ కొట్టింది.

### ఎన్టీఆర్ ను భ్రష్టుపట్టించింది!

రామారావు లాంటి వ్యక్తిపై లపాకి కన్నేసి ఆయన జీవితాన్ని నాశనం చేసింది. దేవుడిలాంటి ఎన్టీఆర్ శక్తులను లాక్కొనే కుట్ర చేసింది. రామారావు భార్యగా చెలమణి అయ్యే ప్రయత్నం చేసింది. రామారావు జీవితంలో విషం జిమ్మాలని ప్రయత్నించింది. లక్ష్మీపార్వతి కుమారుడు కోటేశ్వర ప్రసాద్ తన తల్లి లక్ష్మీపార్వతి అని చెప్పుకోవడానికే సిగ్గుపడుతుంటాడు. ప్రజల కోసం ఎంతో పాటుపడిన వ్యక్తి రామారావు. ఆయన జీవితంలో మచ్చ పెట్టి, పార్టీని లాక్కోవాలనే ప్రయత్నం చేసింది లక్ష్మిపార్వతి. దానికి చంద్రబాబు నాయుడు అడ్డుపడి తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవ పార్టీ అని.. నాశనం చేయాలనే చూస్తే ఊరుకోనని పార్టీని కాపాడుకున్నారు. అలా కాపాడారు కనుకనే తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఇంకా బతికే ఉందని పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు.

# ప్రజారాజధానిపై మరోమారు వైసిపి రాబందుల విషం!

## రాష్ట్రం కోసమే అమరావతి రైతుల పాదయాత్ర
## చారిత్రక ఉద్యమానికి టిడిపి సంపూర్ణ మద్దతు
## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గ్రీష్మ

అమరావతి: వైసిపి రాబందులు మరోసారి ప్రజా రాజధానిపై విషం చిమ్ముతున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ దుయ్యబట్టారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గ్రీష్మ శనివారం విలేకరులతో మాట్లాడుతూ...అమరావతి రైతుల పాదయాత్రకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో రాజధానిని పూర్తిచేయడమే టీడీపీ ప్రథమకర్తవ్యం. అమరావతిలో రాజధానిఉంటేనే ఉమ్మడి 13జిల్లాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయి.వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే రాజధానికి భూములిచ్చిన రైతులకు నెలవారీ పెన్షన్లు, కౌలుస కాలంలో అందించి సాయపడాలి.మూడు రాజధానుల డ్రామాకు వైసీపీ ఇప్పటికైనా తెరదించాలి. అమరావతి రైతుల త్యాగాలు మీ కళ్లకు కనిపించడం లేదా జగన్ రెడ్డీ? రైతులను వేధించే చర్యలను ఇప్పటికైనా మాను



కోవాలి. అమరావతి రైతుల ఉద్యమాన్ని ఆపడం ఎవరివల్ల కాదు. దాన్ని అణచాలని చూస్తే, రెట్టింపు వేగంతో ఉద్యమం ఊపందుకుంటుందని వైసీపీ నేతలు గ్రహించాలని గ్రీష్మ హెచ్చరించారు.

### గ్రాఫిక్స్ నుంచే పాలన సాగిస్తున్నారా?

రాజధాని ప్రాంతాన్ని, చంద్రబాబు చేసిన నిర్మాణాలను గ్రాఫిక్స్, ఎడారి, ముంపుప్రాంతం అంటూ అవహేళన చేసి వైసీపీ నేతలు మాట్లాడారు. అదే నిజమైతే రాజధానిప్రాంతం భూములను అమ్ముకోవాలని వైసీపీ ఎందుకు ప్రయత్నించిందని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో నిర్మించిన భవంతుల్లే వైసీపీ ప్రభుత్వాన్ని నడుపుకుంటోంది. వైసీపీ పరిపాలన కూడా గ్రాఫిక్స్ లోనే జరుగుతోందని ప్రజలు అనుకోవాలా? హైకోర్టు 6నెలల్లో రాజధానిని నిర్మించాలని చెబితే దాన్ని కూడా గౌరవించలేదు. వైసీపీ పాలనలో రాజధానికి భూములిచ్చిన రైతుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రం కోసం భూములను త్యాగం చేసిన రైతులపై వైసీపీకి ఎందుకంత కక్ష? వారికి రోజుకో సమస్యను సృష్టించి,వాళ్లను మానసిక వేదనకు గురిచేస్తూ వేధిస్తున్నారు.రాజధానికిభూములిచ్చిన దళితరైతులను కొట్టి, రోడ్డుమీద పడేసి ఈడ్చి, చేతులకు బేడీలు వేసి అరెస్టు చేయించారు. రైతులంటే వైసీపీకి ఎందుకంత కడుపు మంట?రాజధానికి భూములిచ్చిన రైతులను పెయిడ్ ఆర్టిస్టులంటూ వైసీపీనేతలు అవమానిస్తున్నారు.వాళ్లు న్యాయం కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం చేపట్టిన పాదయాత్రను కూడా వైసీపీ నాయకులు అవమానిస్తున్నారు.మూడు రాజధానులపై దండయాత్ర అంటూ అమరావతి రైతుల పాదయాత్రను చులకనచేసి మాట్లాడడాన్ని టీడీపీ తీవ్రంగాఖండిస్తోందని గ్రీష్మ పేర్కొన్నారు.

### వైకాపా నాయకుల

## 'నాడు - నేడు' కబ్జాలే!

### పాణ్యంలో పాఠశాల కబ్జాపై చంద్రబాబు స్పందన



అమరావతి: నంద్యాల జిల్లా, పాణ్యం ఇందిరానగర్‌లో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల వైకాపా నేత ఇల్లుగా మారిన ఘటనపై తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్య మంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్ర బాబునాయుడు మండిపడ్డారు. ఇదిగిదిగో... వైకాపా ప్రభుత్వం 'నాడు - నేడు'! అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. విద్యార్థులు లేకపోతే వారిని బడికి రప్పించే కృషి చేయాల్సిన ప్రభుత్వం, పాఠశాల భవనాన్ని వైకాపా నేత కబ్జాకు వదిలెయ్యడాన్ని తప్పు పడుతూ చంద్ర బాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నంద్యాల జిల్లా పాణ్యం పట్టణంలోని ఇందిరానగర్లో మూతపడిన పాఠశాల భవనాన్ని వైసీపీ నేత ఇంటిగా మార్చేశారు. 2013లో 5.3 లక్షలతో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను నిర్మిం చింది. విద్యార్థులు సంఖ్య క్రమంగా తగ్గిపోతుం డటంతో, ఉన్న విద్యార్థులను వేరే పాఠశాలకు తరలించారు. గిరిజన పాఠశాలను ఐదేళ్ల క్రితం మూసివేశారు. మూసిన పాఠశాలపై స్థానిక వైకాపా నేత కన్నుపడింది. శిలాఫలం, నల్ల బోర్డు తొలగించి.. వంటగది, బెడ్ రూమ్ ఏర్పా టు చేసుకొని తన ఇంటిగా మార్చుకున్నాడు. ఈ విషయం తెలిసినా అధికారులు పట్టించు కోకపోవటంతో, తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఇదే అంశంపై చంద్రబాబు ఘాటుగా స్పందించారు. వైకాపా ప్రభుత్వం నాడు-నేడు ఇలానే ఉంటోందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### పోలీసులు - మాఫియాలు ఏకమై

# టిడిపిపై తప్పుడు కేసులు

- ◆జగన్ ఏలుబడిలో నేరాలను
- ◆అడ్డుకోవాల్సిన వారే నేరాలు చేస్తున్నారు
- ◆అందరి కథలు తేలుస్తాం: అచ్చెన్నాయుడు



అమరావతి: మొదట పోలీసులు మా పార్టీ వారిపై అక్రమ కేసులు బనాయించడం, పిమ్మట ఎదుటి పార్టీ వారికి గాయాలు లేకున్నా తీవ్ర గాయాలు అంటూ వైద్యులు నివేదిక ఇవ్వడం, ఆ వైద్యుల నివేదికతో కోర్టులో, బెయిల్ ఇవ్వొద్దు అని జడ్జ్‌ను కోరడం.. ఇది కొందరు వైద్యులు, అధికారులు చేస్తున్న ఘోరమైన నేరమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చె న్నాయుడు ధ్వజమెత్తారు. శనివారం ఆయన ట్విట్టర్ లో స్పందిస్తూ... తెలుగుదేశం నాయకులు, కార్యకర్త లను రాష్ట్ర పోలీసులు ఏ విధంగా హింసిస్తున్నారు అనే దానికి ఇవి ప్రత్యక్ష ఉదాహరణలు. మూడేళ్ళుగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఇష్టానుసారం ప్రయో గించారు.

వైసీపీ నేతలు, ప్రభుత్వ వైద్యులు, పోలీసు లు ఒక మాఫియాగా ఏర్పడి తెలుగుదేశం వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఇవి ఖచ్చితంగా తాడేపల్లి నుండి వచ్చిన ఆదేశాలే. ప్రతిపక్షాన్ని పూర్తిగా బలహీనపరచాలి అన్న ఉద్దేశ్యంతోనే ఈ నేరాలకు పాల్పడుతున్నారు. రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పని చేయకుండా.. ఇలా ఎవడినో తృప్తి పరచడానికి పనిచేసే అధికారులందరికీ త్వరలోనే చట్టాలకు లోబడి శిక్షలు ఉంటాయి. ప్రతి ఒక్కడి సంగతీ తేలుస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## రాజధాని రైతుల మహాపాదయాత్రకు సర్వం సిద్ధం



అమరావతి: అమరావతి రైతుల పాదయాత్రకు ముహూర్తం ఖరారైంది. 12న వేకువజామున 5 గంట లకు మహాపాదయాత్ర ప్రారంభమవుతుంది. వెంకట పాలెంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించాక 9 గంటలకు రథానికి జెండా ఊపి యాత్ర ప్రారంభిస్తారు. తొలిరోజు రాజధానిలోని వెంక టపాలెం నుంచి యాత్ర మంగళగిరికి చేరుకుంటుం ది. మహా పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇవ్వడం తో ఉత్సాహంగా ఉన్న అమరావతి రైతులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు. శాంతిభద్రతల కారణాలతో అను మతి ఇచ్చేందుకు డీజీపీ నిరాకరించడంతో రెండు రోజుల క్రితం పాదయాత్ర డైలమాలో పడింది. అయి తే, ఆ తర్వాత హైకోర్టు అనుమతినివ్వడంతో ఉత్సా హంగా ఉన్న రైతులు పాదయాత్ర ప్రారంభానికి ముహూర్తం సిద్ధం చేశారు. వెంకటేశ్వరుని సన్నిధిలో పూజల అనంతరం ప్రత్యేకంగా సిద్ధం చేసిన శ్రీవారి రథాన్ని ఆరు గంటలకు వెంకటపాలెం గ్రామానికి తీసుకొస్తారు. 9 గంటలకు రథానికి జెండా ఊపి లాం ఛనంగా యాత్రను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తప్ప మిగతా పార్టీలను ఆహ్వానించారు. అమరావతి పరిరక్షణ సమి తి, రాజధాని రైతు జేఏసీ సమన్వయ కమిటీ సభ్యుల ను ఆహ్వానించారు. టీడీపీ, బీజేపీ, జనసేన, సీపీఎం, సీపీఐ, ఆప్, కాంగ్రెస్ వంటి పార్టీలన్నీ ఈ కార్యక్రమం లో పాల్గొననున్నాయి. యాత్ర తొలిరోజు వెంకటపాలెం నుంచి కృష్ణాయపాలెం, పెనుమాక, ఎర్రబాలెం మీదు గా మంగళగిరికి చేరుకుంటుంది. రాత్రికి అక్కడే బస చేస్తారు. కాగా, హైకోర్టు తీర్పు నేపథ్యంలో పాదయా త్రలో పాల్గొనేవారి వివరాలను అమరావతిపరి రక్షణ సమితి నేతలు డీజీపీ కార్యాలయంలో అందజేశారు.

## పంచాయితీ నిధులు లాక్కోవడంపై నిరసన

### రోడ్లు ఊడ్చిన మహిళా సర్పంచ్

కర్నూలు జిల్లా(ఆలూరు): కర్నూలు జిల్లా ఆలూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పంచాయతీలో నిధులను ప్రభుత్వం తీసుకోవడాన్ని నిరసిస్తూ ఆలూరు సర్పంచి రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. కనీసం ఉద్యోగులకు ఆరువేల వేతనం కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో నిధులను తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం వల్ల పంచాయతీలో తాత్కాలికంగా పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లిం చలేని స్థితిలో ఉన్నామని ఆలూరు మేజర్ గ్రామ పం చాయతీ సర్పంచ్ అరుణాదేవి అన్నారు. ఈ విషయం పై ఆలూరు పట్టణంలో రోడ్లపై చెత్తను ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం పంచాయతీ కార్మికులతో కలిసి పట్టణంలో చెత్త రిక్షాను తోసుకుంటూ నిరసన తెలిపారు. పంచాయతీ నిధులను తీసుకుని తిరిగి చెల్లించకుంటే తాము పంచాయతీలో అభివృద్ధి పను లు ఎలా చేసేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. పం చాయతీ కనీసం రూ.6 వేలు వేతనం చెల్లించలేని దౌర్భాగ్యం నెలకొందని అన్నారు.

# పట్టుబడ్డ బంగారం సిఎం పేషీలో వసూల్ రాజాదే!

## ఆయన వెనుక జగన్ రెడ్డి, వైసీపీ పెద్దలు

అమరావతి: రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న సిఎం పేషీ వసూల్ రాజా అవినీతి వెనుక వైసీపీ పెద్దతలకాయలు ఉన్నాయి. రాష్ట్రంలో ఎవరికి, ఎక్కడ పోస్టింగ్ కావాలన్నా, బిల్లులు క్లియర్ కావాలన్నా, 22ఏ నుంచి భూములు తొలగించాలన్నా... సిఎంపేషీ వసూల్ రాజా భారీగా ముడుపులు తీసుకుని పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నా డు. వసూల్ రాజా తన అవినీతి డబ్బును తాడేపల్లి ప్యాలెస్ తో పాటు వైసీపీ పెద్దలకు చేరవేస్తున్నారు. అందుకే వందలాది కోట్లు అవినీతికి పాల్పడుతూ.. అధికారి ముసుగులో సెటిల్‌మెంట్లు చేస్తున్నా ఆయనపై ఎటు వంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పుడు గన్నవరం లో బంగారంతో దొరికిన కీలక అధికారి భార్య నీరజా రాణి వెనుక కూడా ఉంది ఈ వసూల్ రాజానే. దుబా య్ నుంచి అక్రమ మార్గంతో బంగారం తరలిస్తూ.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడినా చర్యలు తీసుకోవడంలో జగన్ రెడ్డి మీనమేషాలు లెక్కిస్తున్నారు.

విజయవాడ విమానాశ్రయంలో కేజీల కొద్దీ బంగారంతో పట్టుబడినా మౌనంగా ఉన్నారు. 08-09-22న విజయవాడ విమానాశ్రయంలో బంగారం తో సహా ఆమెను పట్టుకున్నారు. దీంతో ఆమెను ఆమెను రక్షిం చేందుకు బడాబడా వ్యక్తులు రంగంలోకి దిగారు. కేసును నీరుగార్చేందుకు ఒత్తిళ్లు మొదలు పెట్టారు. ముఖ్య మంత్రికి దగ్గరగాఉంటూ.. మిడిల్ కేడర్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ... మొత్తం పెత్తనం చెలాయిస్తూ, ధనాధన్ దందాలతో చెలరేగి పోతున్న 'వసూల్ రాజా' కూడా నేరుగా రంగంలోకి దిగారు. ఆయనతోపాటు మరో ఉన్నతాధికారి కూడా రంగం లోకి దిగారు. విజయ వాడ, హైదరాబాద్, ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు తీసుకొచ్చారు. దుబాయ్ నుంచి వస్తూ భారీగా బంగారం తీసుకొచ్చిన నీరజారాణి.. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో కీలక విభాగంలో పని చేస్తున్న అధికారి సతీమణి. ఆయన ఎప్పుడో రిటైర్ అయినా 'వసూల్ రాజా' ఆయనను తీసుకొచ్చి పోస్టు కట్టబెట్టారు. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మరోసారి పొడిగింపు ఇచ్చారు. ముఖ్యనేతకు సన్నిహి తంగా పనిచేస్తున్న 'వసూల్ రాజా' దుబాయ్ కేంద్రం గా కూడా వ్యాపార లావాదేవీలు మొదలుపెట్టారు. పెద్దఎత్తున బంగారం అక్రమంగా దుబాయ్ నుంచి తీసుకువస్తూ కోట్లు కూడబెడుతున్నారు. ఆయన మనుషులు తరచూ దుబాయ్‌తోపాటు ఇతర గల్ఫ్ దేశాలకు వెళ్లివస్తున్నారు. అక్కడి నుంచి భారీ మొత్తం లో అక్రమంగా బంగారం తీసుకొస్తున్నారు.

వారు హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషన ల్ ఎయిర్‌పోర్టులో కాకుండా విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టులోనే దిగుతుండటం వెనుక జగన్ రెడ్డి హస్తం ఉంది. ఇక్కడ తనిఖీలు లేకండా, వసూల్ రాజా తన మనుషులకు అసలు తనిఖీలే జరగకుండా 'సేఫ్ పాసేజ్' కల్పిస్తున్నారు. నీరజారాణి వద్ద భారీగా బంగారం బిస్కట్లు ఉన్నట్లు దుబాయ్ విమానాశ్రయం లోనే అధికారులు గుర్తించడంతో జగన్ రెడ్డి అండ్ కో అడ్డంగా దొరికారు.

హైదరాబాద్ నుంచి డీఆర్ఐ అధికారులు, సిబ్బందితో కూడిన బృందం గన్నవరం ఎయిర్‌పోర్టు కు చేరుని ఆమెను అదుపులోకి తీసుకోగా.. ఆమెను రక్షించేందుకు వసూల్ రాజా తెరవెనుక పనిచేస్తు న్నారు. కేజీల కొద్దీ బంగారం దొరికినా జగన్ రెడ్డి ఒత్తిడితో కేవలం970 గ్రాముల బంగారం మాత్రమే స్వాధీనం చేసుకున్నామని చెప్పడం రాష్ట్రంలో జరుగు తున్న దురాగతాలకు నిదర్శనం. పైనుంచి వచ్చిన ఒత్తిళ్లను భరించలేక కేసు తీవ్రతను తగ్గించేందుకే... పట్టుకున్న బంగారాన్ని బాగా తగ్గించి చూపుతున్నారు. నీరజారాణి ఇప్పటికి మూడుసార్లు దుబాయ్‌కి వెళ్లివ చ్చారు. ఆమె విజయవాడలో దిగిన ప్రతిసారీ... జగన్ రెడ్డి అండ్ కో 'సేఫ్ పాసేజ్'కు సహకరించారు. తెలి సింది. కిలోలోపు బంగారం పట్టుబడితే పన్ను ఎగవేత కేసుగా పరిగణించి కస్టమ్స్ డ్యూటీ కట్టించు కుంటా రు. కేసు తీవ్రత అంతగా ఉండదు. అంతకుమిం చితే... స్మగ్లింగ్ కింద బలమైన కేసు పెడతారు. భారీ విలువతో కూడిన అక్రమ రవాణా ఉంటే తప్ప... డీఆర్ఐ రంగంలోకి దిగదు. నీరజారాణిని 8వ తేదీ నుంచి డీఆర్ఐ అధికారులు ప్రశ్నిస్తూనే ఉన్నా. ప్రభుత్వంలో చలనం లేదు. పైగా అమరావతిలోని ఓ ప్రభుత్వ వాహనం నుంచి ఆమెకు భోజనాలు తీసుకెళ్తుండటం విడ్డూరంగా ఉంది.

ఆమె డీఆర్ఐ అధికారుల అదుపులో ఉండగా... ఆమె భర్త మాత్రం సచివాలయంలో బిజీబిజీగా ఉన్నా రు. బంగారం అక్రమ తరలింపునకు విజయవాడను అడ్డాగా చేసుకుని జగన్‌రెడ్డి అండ్ కో చేస్తున్న స్మగ్లిం గ్‌ను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. తగిన గుణపాఠం తప్పదు. ఇప్పటికైనా కోట్ల రూపాయల అవినీతితి పాటు, తెరవెనుక దందాలు చేస్తున్న వసూల్ రాజా పై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది. గన్నవరంలో అక్రమ బంగారంతో పట్టుబడి న వారిపై చర్యలు తీసుకుని ప్రజలకు వాస్తవాలు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది.



# అధిక వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకోవాలి

- దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి
- నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



అనంతపురం: అనంతపురం జిల్లా కనేకల్లు, బొమ్మనహాల్ మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వేలాది ఎకరాల్లో వివిధ రకాల పంటలు నీట మునిగాయని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన కనేకల్లు మండలంలోని నాగేపల్లి, తుంబిగనూరు, గరుడచెడు, బిదురుకొంతం, బొమ్మనహాల్ మండలంలోని గోవిందవాడ గ్రామాల్లో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను రైతులు, టీడీపీ నాయకులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు కర్ణాటక ప్రాంతాల్లో రిజర్వాయర్లు పూర్తిగా నిండి, పెద్ద ఎత్తున వేదవతి హగరి నదికి వరదలు వచ్చాయన్నారు. ఫలితంగా రాయదుర్గం నియోజకవర్గంలో వేల ఎకరాల్లో పత్తి, వేరుశెనగ, వరి, మొక్కజొన్న పంటలు పూర్తిగా నాశనమయ్యాయన్నారు. గరుడచెడు గ్రామంలోనే దాదాపు 800 ఎకరాలకు పైగా పంట నీట మునిగి కుళ్లిపోయిందన్నారు. తుంబిగనూరు గ్రామ పరిధిలో వరి నాట్లు, వేరుశెనగ పంటలు పది రోజులుగా నీటిలో ఉండటంతో పనికిరాకుండా పోయిందన్నారు. పశు గ్రాసానికి కూడా ఉపయోగం లేకుండా పంటలు నాశనమయ్యాయన్నారు. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు మమ్మల్ని పరామర్శించడానికి రాలేదని పలువురు రైతులు కాలవతో ఆవేదన చెందారు. రైతు ఎంత విస్తీర్ణంలో పంట పెట్టాడు, ఎన్ని ఎకరాల్లో పంట నష్టపోయిందో విచారించిన పాపాన పోలేదన్నారు. ప్రతి సచివాయంలో రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా దర్శన మిస్తున్నాయన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వమని పెద్ద పెద్ద ప్రచారాలు, ఆర్భాటాలు చేస్తోన్న జగన్మోహన్ రెడ్డి రైతుల బాగోగులను ఏనాడు పట్టించుకోలేదన్నారు. పాలకుల్లో చిత్తశుద్ధి, రైతుల పట్ల శ్రద్ధ లేకపోవడం వల్లే ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందన్నారు. పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడానికి ఎమ్మెల్యేలు మంత్రులు రావడం లేదన్నారు. కనీసం వాలంటీర్లు కూడా పలకరించక పోవడం దుర్మార్గమన్నారు. వరదల వల్ల సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అందరికీ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన వేరుశెనగ రైతుకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి రైతుకు ఎకరానికి రూ.40 వేలు నష్టపరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లాలేప్ప, బలరామిరెడ్డి,రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు వెంకటేశులు, ఆది, సుదర్శన్, బిసి నాయకులు కేశన్న, కొత్తపల్లి మల్లికార్జున, ఎంపిటిసి నరేంద్ర, రమేష్, మారుతీ, నాగార్జున, రామప్ప, రఘునాథ రెడ్డి, జయాశీలా రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి, గోవిందప్ప, సోమనాథ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలి

- గన్ని వీరాంజనేయులు సూచన



ఏలూరు: గుండుగొలనులో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శిరిబత్తిన వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన గ్రామ తెలుగుదేశంపార్టీ సమావేశంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలన్నారు. మండల స్థాయిల వారీగా త్వరితగతిన సెక్షన్ ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుని పని విభజన చేసుకుని తెలుగుదేశంపార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సెక్షన్ ఇన్‌ఛార్జుల నియామకంపై పలు సూచనలు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గ్రామస్థాయిలో ప్రజలకు చైతన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గేదల రామారావు, కరణం పెద్దిరాజు, పడిమాల యుగంధర్, పూడి సిమ్హాచలం, భోగేశ్, దోకల మురళి, సోమేశ్వరరావు, కేశవరాజు, నవమణి, సూరిబాబు, రాయప్ప, వెంకటేషు, చల్లబాబు, సుబ్రమణ్యం, శివ, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నానిపై అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ నేతల ఫిర్యాదు



అంబేద్కర్ కోనసీమ జిల్లా: కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండల టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నానిపై చర్యలు తీసుకోవాలని కొత్తపేట మండల టీడీపీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొత్తపేట మండల నాయకులు ఫిర్యాదు చేశారు.

## వైసీపీ పాలనలో కబ్జాకు గురౌతున్న చెరువులు

- పూడ్చడం మినహా చెరువులకు నీళ్లు ఇవ్వడం తెలియని ప్రభుత్వమిది : మాదినేని ఉమామహేశ్వర నాయుడు




కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా,కళ్యాణదుర్గం నియోజ కవర్గంలో తెలుగుదేశం పార్టీ అండదండలతోనే తాను వైసీపీ ప్రభుత్వాన్ని ఎదురిస్తున్నానని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు దీమా వ్యక్తం చేశారు. శెట్టూరు మండల కేంద్రంలో ఒక్కరోజు అన్నా క్యాంటీన్ ఏర్పాటు సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ నాడు ఎన్నికల సందర్భంగా మంత్రి ఉషశ్రీచరణ్ కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని 114 చెరువుకి నీళ్లు ఇస్తామని హామీ చెప్పి ఇప్పుడు చెరువులు పూడ్చే కార్యక్రమం చేస్తోందని ఉమామహేశ్వర ఆరోపించారు. కళ్యాణదుర్గం ప్రజల ఆశలను ఆశయాలను హరించకుండా హామీలను అమలు పరచాలని ఆయన తెలియజేశారు. పేద ప్రజలు ఐదు రూపాయలకే కడుపునిండ భోజనం చేయాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను రాష్ట్రంలో పలుచోట్ల జగన్ ప్రభుత్వం అడ్డుకోవడానికి నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో రెండో రోజు శెట్టూరు మండల కేంద్రంలో వందలాదిమంది ప్రజలకు అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు. వైసీపీ సాగిస్తున్న అసాంఘిక కార్యక్రమాలను వడ్డీతో సహ తిరిగి చెల్లిస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి బాదుడుకి సామాన్యుడు విలవిల

● ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరగాలి : పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు: జగన్‌రెడ్డి బాదుడుకి సామాన్యులు విలవిలాడిపోతున్నారని, నిత్యం ప్రజలపై ఏదోక విధంగా భారాలు వేస్తూ పీక్కుతింటున్నారని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ వ్యాఖ్యానించారు. మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లె పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి బాదుడుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

● కోడుమూరులో ఆకెపోగు ప్రభాకర్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



కోడుమూరు: జగన్‌రెడ్డి పాలనలో పేదవాడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని, ధరల భారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆకెపోగు ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కోడుమూరు నియోజకవర్గంలోని రుద్రవరం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ బాదుడుపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. నాటి టీడీపీ ప్రభుత్వానికి నేటి జగన్‌రెడ్డి అరాచక పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని, జగన్‌రెడ్డి బాదుడుపై గ్రామాల్లో చర్చ జరిగేలా నేతలు ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ నాయుడు, బీసీ సెల్ విజయ్ కుమార్, మైనారిటీ సెల్ సోఫీ బేగ్, మైనారిటీ కర్నూల్ మండల అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఉల్చల నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారహీనుడు కొడాలి నాని : రాజగోపాల్ తాతయ్య

● క్లీనర్ భాష మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు



జగ్గయ్యపేట: కనకపు సింహాసనంపై శునకమును గూర్చుండబెట్టినా...దాని సహజ స్వభావాన్ని ఏవిధంగా విడిచిపెట్టదో అలాగే కొడాలి నాని లాంటి కుక్క కూడా తన క్లీనర్ బుద్ధి ఇంకా మార్చుకోలేదని టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మండిపడ్డారు. టీడీపీ చంద్రబాబు, లోకేష్‌లపై కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగ్గయ్యపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొడాలి నాని నువ్వు ఇంకా క్లీనర్ భాష మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. టీడీపీ అండతోనే ఈ స్థాయికి వచ్చిన నాని... నీచమైన భాష మాట్లాడుతూ సంస్కారహీనుడిగా మిగిలిపోనున్నాడని అన్నారు. చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే అర్హత, స్థాయి కొడాలి నానికి లేదని, స్థాయి మరిచి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కొడాలి నానిలా తాము కూడా మాట్లాడగలమని, కానీ మాకు సభ్యత, సంస్కారం గుర్తుకు వస్తోందన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే నానితో జగన్‌రెడ్డి బూతులు మాట్లాడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బూతుల నాని తన వ్యాఖ్యలను కట్టిపెట్టి ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు కట్టా వెంకట నరసింహారావు, కొఠారి సత్యనారాయణ ప్రసాద్, గట్టిడి దుర్గాప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కానూరి కిషోర్, పొట్ట పొంగు బాబురావు, మాదుగుల సురేష్, ముత్తవరపు వెంకటేష్, పేరం సైదేశ్వర రావు, ఇర్రి నరసింహారావు, సంగేపు బుజ్జిబాబు, గెల్లా సంధ్యారాణి, గొట్టే నాగరాజు, కంచేటి గీతారాణి, యమర్తి బోస్ యాదవ్, గోంగూర నాగేశ్వరరావు, పితాని హరినాథ్, గుంజ లక్ష్మణ్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

● కామవరపుకోటలో ఓటర్ లిస్ట్ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు



కామవరపుకోట: ఓటర్ లిస్ట్ పట్ల బూత్‌కన్వీనర్‌లు అప్రమత్తంగా ఉండాలని, ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు, చేర్పులు చేయాల్సి వస్తే ఆ వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ శ్రేణులకు సూచించారు. శనివారం ఆడమిల్లిలో జరిగిన ఓటర్ లిస్ట్ పరిశీలనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీలోని బూత్ నెంబర్ 235, 236, 237లలో ఓటర్ లిస్ట్‌లోని మార్పులు, చేర్పులపై పరిశీలన చేశారు. కొత్త ఓట్ల నమోదు, చనిపోయిన వారి వివరాలు సేకరించి అధికారులకు ఇవ్వాలన్నారు. ఓటర్ లిస్టుపై గ్రామాల్లో పరిశీలన చేసి మండల పార్టీకి నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జుజ్జూరి బాబ్జి, ఏలూరు పార్లమెంట్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొయ్య గుర వెంకటేష్, స్థానిక టిడిపి నాయకులు పారేపల్లి వెంకటాచారి, షేక్ సలీం, కనసాని రాజేష్, రాచకొండ రాఘవులు, కొక్కొండ రాంబాబు, నాయుడు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయండి

● శ్రేణులకు దొమ్మలపాటి రమేష్ సూచన



మదనపల్లి: పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని శ్రేణులకు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ సూచించారు. శనివారం మదనపల్లిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టీడీపీ సానుభూతి పరుల నుంచే కాకుండా ఇతరులు కూడా సభ్యత్వాలు తీసుకునేలా చూడాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు యొక్క ఉపయోగాలు ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇప్పుడేమి సమాధానం చెబుతావు ఏ2 రెడ్డి?

● ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఏ2 విజయ్‌సాయిరెడ్డి అల్లుడి పేరు చేర్చిన ఈడీ



**చిత్తూరు:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఏ2 విజయ్‌సాయిరెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి పేరుని ఈడి చేర్చడంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్రశేషు స్పందించారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన... నీ దొంగ లెక్కలతో మరోసారి అడ్డంగా దొరికావు ఇప్పుడేం సమాధానం చెబుతావు? అని నిలదీశారు. నీతోపాటు జగతి పబ్లికేషన్స్ యజమాని ముఖ్యమంత్రి సతీమణి భారతిరెడ్డికి కూడా లింక్ ఉందనే అనుమానం కలుగుతోందని, ఇటీవల ఢిల్లీ లిక్కర్‌స్కాంలో మన రాష్ట్రానికి లింకులు ఉన్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా హైదరాబాదులో ఈడీ చేసిన తనిఖీల్లో ఏ2 అల్లుడు సృజన్ రెడ్డి కీలక పాత్రధారిగా ఉన్నాడని ఈడీ కేసు నమోదు చేయడం జరిగిందని, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నీతి కబుర్లు చెబుతూ, అవినీతి ధ్యేయంగా అక్రమార్జనే లక్ష్యంగా సాగుతున్న ఏ2రెడ్డి దోపిడీ పక్క రాష్ట్రాల కూడా పాకిందన్నారు. నీ అల్లుడు సృజన్‌రెడ్డిపై వచ్చిన ఆరోపణలకు బాధ్యత వహిస్తూ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని శ్యామ్ చంద్రశేషు డిమాండ్ చేశారు.

## తిరుపతిలో సుగుణమ్మ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



**తిరుపతి:** పేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మన్నారు నుగుణమ్మ వ్యాఖ్యానించారు. టీడీపీ పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌రెడ్డి పేదల నడ్డి విరుస్తున్నాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సుగుణమ్మ నివాసం వద్ద ఉన్న స్విమ్స్ బస్టాప్ నందు పేదలకు ఐదు రూపాయలకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి కార్పొరేటర్, జిల్లా, నగర కమిటీ, మహిళా, విద్యార్థి, యువత తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి

● నంద్యాలలో బాదుడే బాదుడులో పాల్గొన్న భూమా బ్రహ్మానందరెడ్డి



**నంద్యాల:** ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు. నంద్యాలలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి ప్రజా వ్యతిరేక విధానాలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితులు లేవని, నిత్యం ప్రజలపై భారాలు మోపి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి అండ్ కో లూటీ చేస్తున్నారని అన్నారు. మూడున్నరేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని అన్నారు. చిత్ర విచిత్రమైన పన్నులతో ప్రజల్ని పీక్కుతింటున్న జగన్‌రెడ్డికి ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. నంద్యాల పట్టణం చిన్న వర్షానికే మురికి కూపంగా మారిందని, 100 ఏళ్ల మున్సిపాలిటీ అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ప్రజాకంటక వైసిపి ప్రభుత్వాన్ని పారద్రోలాలని భూమా బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో 24 వార్డ్ ఇన్‌చార్జి చలపతి, నబిరసూల్, శ్రీనివాసులు, ఖలిల్, వినయ్, కొండారెడ్డి, బాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పేదల కడుపు నింపితే, జగన్‌రెడ్డి పేదల నడ్డి విరుస్తున్నాడు: పాశిం సునీల్‌కుమార్

● గూడూరులో పేదలకు భోజనం వడ్డించిన టీడీపీ శ్రేణులు



**గూడూరు:** టీడీపీ పేదల కడుపు నింపితే, జగన్‌రెడ్డి పేదల నడ్డి విరుస్తున్నాడని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ వ్యాఖ్యానించారు. వాకాడు మండలం - వాకాడు - అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్‌ను ప్రారంభించి పేదలకు భోజనం వడ్డించారు. ఈ మేరకు ఆయన సునీల్ కుమార్ మాట్లాడుతూ... పేదలకు అన్నం పెడుతుంటే జగన్ ఓర్చుకోలేకపోతున్నాడని, కాబట్టే అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేయిస్తున్నాడని అన్నారు. అన్నం పెట్టే చేతిని కొడతారా? మీరు ఎన్ని చేసినా అన్నా క్యాంటీన్‌లను కొనసాగిస్తామన్నారు. టీడీపీ హయాంలో పేదలకు అందించిన సంక్షేమం నేడు అందడం లేదని, ప్రజలపై నిత్యం ధరల భారం మోపి ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన మాజీ డైరక్టర్ శ్రీనివాసులు, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, మత్స్యకార సభ్యులు మామిడి గోవిందయ్య, వాణిజ్య విభాగం సభ్యులు బాలచంద్రయ్య శెట్టి,యువత అధికార ప్రతినిధి కుంచం దయాకర్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తీపలపూడి రమణయ్య, నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు రౌతు వెంకటరమణయ్య,మండలం కమిటీ సభ్యులు కుంబాల రమణయ్య, మండల యువత అధ్యక్షుడు అరుణ్, వెంకటేష్, మండల మహిళా అధ్యక్షులు సునీత, మైనారిటీ సభ్యులు గౌస్ బాషా, మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ కల్పనలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలం

● కాకినాడ చేరుకున్న నిరుద్యోగ రణం యాత్ర




**కాకినాడ:** తెలుగుయువత చేపట్టిన నిరుద్యోగ రణం యాత్ర శనివారం కాకినాడ చేరింది. నగర వీధుల్లో తెలుగుయువత భారీ ర్యాలీ చేపట్టింది. ఉద్యోగాల కల్పన విషయంలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, తెలుగుయువత నేతలు ఆరోపించారు. నిరుద్యోగ రణం యాత్రను ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... అనంతరం జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌పై మోసం చేసిన జగన్‌కు రాష్ట్రాన్ని పరిపాలించే అర్హతలేదన్నారు. ఈ మేరకు తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ... 6వ రోజు నిరుద్యోగ రణం యాత్ర కాకినాడలో చేపట్టడం జరిగిందని, ఈ యాత్రకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తన అవినీతి కోసం రాష్ట్రంలోని నిరుద్యోగులు ఏమైనా పర్వాలేదనే ఉద్దేశంతో ప్రత్యేక హెూదాను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ టీడీపీ ఇన్‌చార్జ్ వనమాడి కొండబాబు, రాష్ట్ర, పార్లమెంట్ 7 నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం: ముత్తముల



గిద్దలూరు: ప్రకాశం జిల్లా రాచర్ల గ్రామంలో మండల అధ్యక్షులు కటికె యోగనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ... గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించుకోవలసిన బాధ్యత మనపై ఉందని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడాలని వాటిపై గ్రామ కమిటీ సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు. బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమన్వయంగా ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, నూతన ఓటర్ల చేర్పులపై దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా గ్రామ స్థాయిలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలని ఈ మూడేళ్ళ కాలంలో అనేక ఆర్థిక భారాలతో ప్రజల జీవన విధానం అస్తవ్యస్తం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ కమిటీ కార్యదర్శి జీవనేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దివాకర్, వాణిజ్య విభాగం అధ్యక్షులు పాపిశెట్టి శ్రీనివాసులు, తెలుగుయువత అధ్యక్షులు సొంటం కళ్యాణ్‌రెడ్డి, ఐటీడీపి అధ్యక్షులు పఠాన్, సనా ఉల్లా ఖాన్, సిరిగిరి వెంకటపతి, బత్తిని రాజశేఖర్, మాదా రామకృష్ణ, బత్తిని రామకృష్ణ, తురిమెల్ల రవి వినాయక్, హాఫీజ్ ఖాన్, తాహీర్ బాషా, గుర్రం దానియేలు, కత్తి అనొజీరావు, ఆరోగ్యం బసిరెడ్డి, చంద్రభూపాల్‌రెడ్డి, కప్పేట వెంకటేశ్వరరెడ్డి, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది



తిరువూరు: రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, శావలదేవదత్ వ్యాఖ్యానించారు. తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చర్చ జరిగేలా శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ శావల దేవదత్, తిరువూరు పట్టణ/ మండల అధ్యక్షులు బొమ్మసాని ఉమమహేష్, వెదురు వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ల జోలికి వస్తే వైసీపీకి పుట్టగతులు ఉండవు

● పెనుకొండలో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన బికె. పార్థసారథి



పెనుకొండ: అన్నా క్యాంటీన్లు జోలికి వస్తే వైసీపీకి పుట్టగతులు ఉండవని బి.కె పార్థసారథి వ్యాఖ్యానించారు. పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల కేంద్రంలో నిర్వహించిన అన్నా క్యాంటీన్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పేదలకు భోజనం వడ్డించారు. పేదలకు కడుపునిండా అన్నం పెడితే నీకెందుకు అంతటి మంట? అని జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. వైసీపీ రాక్షస పాలనకు స్వస్తి పలకాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామక్రిష్ణప్ప, కన్వీనర్ నరహరి, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య. మాజీ కన్వీనర్ చంద్రమౌళి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు టైలర్ ఆంజనేయులు, సర్పంచులు నాగరాజు, జనార్దన్, చంద్రశేఖర్ నాయుడు, హరీష్, మురళి, లీలమ్మ, తులసి, వాల్మీకి చంద్ర, అక్బర్, వీరాంజి, పవన్, నాగప్ప, కుళాయప్ప, చంద్రశేఖర్, చెన్నకేశవలు, ఉగ్గిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక పాలనపై ప్రజలు తిరగబడాలి

● శ్రేణులకు అశోక్ గజపతిరాజు పిలుపు



విజయనగరం: రాబోయే రోజుల్లో పార్టీని గెలిపించాలని, ప్రభుత్వ వ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ చేపట్టాలని, అరాచక పాలనకు చరమగీతం పాడాలని పూసపాటి అశోక్ గజపతిరాజు వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరంలోని అశోక్ బంగ్లాలో పార్టీ శ్రేణులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జగన్‌రెడ్డి బాదుడుపై గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని అభివృద్ధి చేయాలన్నారు. ఓటర్ లిస్ట్‌పై బూత్‌స్థాయి నాయకులు దృష్టిపెట్టాలన్నారు. నేడు పార్టీ ఆధ్వర్యంలో 35వ డివిజన్‌లో నిర్వహించే బాదుడే బాదుడు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన... వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల లిస్టులో అక్రమాలను సహించేది లేదు

● శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట: టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో, చిలకలూరిపేట నియోజకవర్గంలోని చిలకలూరిపేట రూరల్ మండలం, చిలకలూరిపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ లెవెల్ కన్వీనర్స్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలో జరిగిన ఓటర్ల నమోదులోనూ, తీసివేతలలోనూ జరిగిన అవగాహన సదస్సులో పుల్లారావు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని 239 బూతులలో 2019 నుండి ఇప్పటివరకు జరిగిన ఓటర్ల నమోదు, తీసివేతల ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికైన ఆయా బూత్‌ల కన్వీనర్లు అప్రమత్తమై ఓటర్ల లిస్టులను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమాలు జరిగితే తన దృష్టికి తీసుకురావాలని, అధికార పార్టీకి తొత్తులుగా మారి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు ఎవరైనా ఉన్నా తనకు తెలియపరిస్తే అలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఓటర్ల నమోదులోను, తీసివేతలలోనూ, తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన కోనేరు సురేష్, చౌదరి, ఓటర్ల లిస్టుల వెరిఫికేషన్‌పై ఆయా బూత్ కన్వీనర్లకు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు అవగాహన కల్పించారు. ఓటర్ల లిస్టుపై బూత్ కన్వీనర్లే కీలక బాధ్యత వహిస్తారని, వారు నిరంతరం అప్రమత్తమై ఓట్ల నమోదులోనూ, తీసివేతలోనూ అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అలానే తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు పొంది వైసీపీతో అంట కాగుతున్న వారిని కూడా చూస్తూ ఊరుకోబోనని అలాంటివారు ఎవరైనా ఉంటే పదవులను విడనాడాలని కోరారు.

## జగన్ పాలన ఆ పార్టీ కార్యకర్తలకే నచ్చడం లేదు



● టీడీపీలో చేరని పలువురు వైసీపీ కార్యకర్తలు

గిద్దలూరు: జగన్‌రెడ్డి పాలనపై ఆ పార్టీ కార్యకర్తలకే నమ్మకం పోయిందని, కాబట్టే నేడు ఆ పార్టీని వదిలి టీడీపీలో చేరుతున్నారని ముత్తముల అశోక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అర్ధవీడు మండలం మొహిద్దీన్ పురం గ్రామానికి చెందిన 27 బీసి కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటరెడ్డి, వెంకటరంగయ్య, వేల్పుల చిన్న గుర్రయ్య, బాలగుర్రయ్య, రంగయ్య, ఆంజనేయులు, రాములు, ఎన్ బాలరాజు, పెద్ద రంగస్వామి, చిన్నరంగయ్య, వడ్డిమాని చిన్నరాములు, ఎన్ ఈశ్వర్‌రెడ్డి, రామచంద్రుడు, నారాయణ, పెద్దశేషయ్య, శంకర్ టీ గుర్రయ్య, చిన్న పిచ్చయ్య, రంగపవన్, ఎస్ పార్ధసారథి, లక్ష్మయ్య, జి.నాగరాజు, ఎస్ ప్రసాద్, శివసింగ్, సాయి కిరణ్, చిన్న కాశయ్య, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటిలో నానుతున్న పిఠాపురంలోని పలు కాలనీలు

● ముంపు బాధితుల్ని పరామర్శించిన వర్మ



పిఠాపురం: వరద నీటిలో పిఠాపురంలో టౌన్‌లోని పలు కాలనీలు నీటిలో నానుతున్నాయని, అయినా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మండిపడ్డారు. పిఠాపురం టౌన్‌లోని 22వ వార్డులోని యానాదుల కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కురిసిన వర్షాలకు వరద నీరు ఇళ్ళలోకి చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుటుంబాలు పిల్లలతో నీటిలోనే ఉండే పరిస్థితి ఉందన్నారు. వరద నీరు బయటకు పోవడానికి మెయిన్ కాలువకు డ్రైన్ పెట్టాలి, డ్రైన్ చేయపోవడంవలనే ఇళ్ళలోకి వరద నీరు, మురికి నీరు చేరుతుందన్నారు. ఈ డ్రైన్ పూర్తీ చేసి తక్షణమే ఇక్కడ కలిగిన సమస్యను పరిష్కరించాలని వర్మ అధికారుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డం భాస్కర రావు, కాదా రాజు, వార్డు కౌన్సిలర్ అభ్యర్ధి అరుణ కుమారి, మరియు పూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు అధికార పార్టీకి పట్టడం లేదు

● చదలవాడ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




నరసరావుపేట: స్థానిక సమస్యలు అధికార పార్టీకి పట్టడం లేదని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని బాపనయ్యనగర్లో ఆయన జోరువానలో పర్యటించారు. ఈ సందర్భంగా చదలవాడ అరవిందబాబు ఇంటింటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారపార్టీ నాయకులు వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలపై స్పందించడం లేదన్నారు. స్థానిక అధికారులకు పలుమార్లు ప్రజలు విజ్ఞప్తి చేసినా స్పందించడం లేదన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుందన్నారు. డ్రైన్లలో మురుగు ప్రవహించడం లేదన్నారు. సిల్ట్ తొలగించకపోవడంతో మురుగునీరు వర్షపు నీటిలో కలిసి రోడ్డుపై ప్రవహిస్తుందున్నారు. చెత్తపై పన్ను వేసి డబ్బులు కడితేనే ఇళ్ళ నుండి చెత్తను తీసుకెళ్ళే పరిస్థితి కల్పించారని విమర్శించారు. మరోవైపు అధిక ధరలు, పన్నులతో ప్రజల జీవనం భారంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడాలి నానిపై తునిలో ఫిర్యాదు

● యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో నిరసన



తుని: మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు సుర్ల లోవరాజు, తుని మండల టీడీపీ ప్రెసిడెంట్ అప్పన రమేష్, కాకినాడ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కుక్కడపు బాలాజీ, కాకినాడ జిల్లా టీడీపీ కార్యదర్శి చోడిశెట్టి శేషగిరి,తుని నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ బాబ్జి, తుని నియోజకవర్గ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అల్లు రాజు,ఎస్సి నాయకులు కూరపాటి రఘు,తాటిక నారాయణరావు, బోడపాటి అప్పారావు, తుని పట్టణ బీసీ సెల్ ప్రెసిడెంట్ చందక గురుమూర్తి, నెల్లిపూడి బ్రహ్మాజీ, తుని పట్టణ తెలుగు యువత ప్రెసిడెంట్ తొలెం ప్రసాద్, తుని నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి నాని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి తీరుతాం

● గన్నవరంలో పేదలకు అన్నదానం చేసిన బచ్చుల అర్జునుడు



గన్నవరం: అన్నా క్యాంటీన్లు ఎన్ని ధ్వంసం చేసినా పేదలకు అన్నదానం చేసి తీరుతామని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు వ్యాఖ్యానించారు. శనివారం గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం బాపులపాడులో నిర్వహించిన అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన శ్రీమతి నారా భువనేశ్వరి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలే వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొడాలినానిపై చర్యలు తీసుకోవాలి : జగ్గంపేట తెలుగుయువత



జగ్గంపేట: కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో జగ్గంపే మండల టీడీపీ అధ్యక్షుడు వెలిశెట్టి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. గుడివాడ శాసనసభ్యులు కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలని, రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయటం తల్లి పాలు తాగి తల్లి రొమ్ము గుద్దినట్టుగా ఉందని మండిపడ్డారు. కొడాలి నాని అని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని నోరు అదుపులో పెట్టుకోపోతే పద్ధతిగా ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు షేక్ వల్లి, కోడూరి రమేష్, బొడ్డేటి సుమన్, ముమ్మన దుర్గాప్రసాద్, పినిశెట్టి సుబ్రహ్మణ్యం, వల్లూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నానిని వెంటనే అరెస్టు చేయాలి

● పాడేరులో పోలీసులకు ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు



పాడేరు: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిని వెంటనే అరెస్టు చేయాలని పాడేరులో టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు కుటుంబ సభ్యులపై నోటికొచ్చినట్లు దుర్భాషలాడిన నానిపై వెంటనే పోలీసులు కేసు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలుపర్తి గోవిందరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి ఇన్‌చార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్, తెలుగుయువత అధ్యక్షులు వర్తన నీలకంఠం దొర, చీకటి మధు, వంజరి చిరంజీవి, కాడెలి శ్రీను, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రీశైలపు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలి

● బొబ్బిలి చిరంజీవులు ఫిర్యాదు



పార్వతీపురం: మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుటుంబంపై అవమానకరమైన, అభ్యంతరకర వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఆయనపై చర్యలు తీసుకోవాలని బొబ్బిలి చిరంజీవులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీతానగరం పోలీస్ స్టేషన్‌లో టీడీపీ శ్రేణులతో కలిసి చిరంజీవులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు, పార్వతీపురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి, చంద్రమౌళి, చెల్లంనాయుడు వలస సర్పంచ్ వాకాడ పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లు కూల్చడం దుర్మార్గం : ఉన్నం హనుమంతరాయచౌదరి



కళ్యాణదుర్గం: పేదలకు అన్నదానం చేస్తుంటే జగన్‌కు నచ్చడం లేదని కాబట్టే ఆ పార్టీ మూకల చేత అన్నా క్యాంటీన్‌లను ధ్వంసం చేయిస్తున్నారని ఉన్నం హనుమంతరాయ చౌదరి వ్యాఖ్యానించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో ఆయన పాల్గొని పేదలకు భోజనం వడ్డించారు. కుప్పంలో అన్నా క్యాంటీన్‌ను ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ అరాచక పాలనపై ప్రజలు తిరగబడాలని ఉన్నం పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతో సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వై పి రమేష్,రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు దండా వెంకటేసులు,మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి,ఆ ర్ జి శివశంకర్, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ డీకే రామాంజనేయులు ,కంబదూరు కన్వీనర్ శివన్న,పాపంపల్లి రామాంజనేయులు,మాజీ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాస్ రెడ్డి,కొల్లాపురప్ప గోవిందరెడ్డి, బాబయ్య,ఒంటిమిద్ది సత్తి, బసంపల్లి హనుమంథరెడ్డి, డిన్ మూర్తి, ఐదుకల్లు భాస్కర్,ములకనూరు తిమ్మరాయుడు,రాళ్ళ నంతపురం నాగరాజు,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి దోపిడిపై ప్రజల్లో చర్చ జరగాలి: బొరగం శ్రీనివాసులు

● టీ నర్సాపురంలో బాదుడే బాదుడు

పోలవరం: టీ నర్సాపురం మండలం, మక్కినవారిగూడెం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలపాటి పాపారావు ఆధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచారని మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి లేదని, రాష్ట్ర బాగుపడాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. జగన్ రెడ్డి పన్నుల రూపంలో కోట్లు దోచేస్తున్నాడనే విషయంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు తాము ఈ బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆచంట అనిల్, మండల



పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధా శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్మూర్తి, గ్రామ సర్పంచ్ మెతుకుమెల్లి గోపాలరావు, గ్రామ పార్టీ కార్యదర్శి ఎల్లపు మురళీ, మాజీ సొసైటీ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ, బొంతు సత్యనారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దిన సత్యనారాయణ, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, ఐటిడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, ఘంటా సతీష్, దవులూరి కృష్ణమోహన్, మక్కిన సురేష్, పిన్నమనేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే అర్హత కొడాలి నానికి లేదు

● గుంటూరులో ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు



గుంటూరు: కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని గుంటూరులో టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొడాలని నాని లాంటి నేతల్ని పెంచి పోషిస్తున్న జగన్‌రెడ్డికి త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే చూస్తూ ఉరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తాడికొండ నియోజక వర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఈస్ట్ టీడీపీ ఇన్‌ఛార్జి నసీర్ అహ్మద్, గుంటూరు వెస్ట్ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, నగర టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి దాసరి రాజా మాస్టర్, దామచర్ల శ్రీనివాసరావు, బొబ్బిలి రామారావు, నాయుడు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని లాంటి నీచుడ్ని వెంటనే శిక్షించాలి : అయితాబత్తుల ఆనందరావు




అమలాపురం: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై వైసీపీ నేతల కొడాలి నాని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడమే కాకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని, అతనిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు టిక్కిరెడ్డి నేతాజీ, జిల్లా టిడిపి నాయకులు నల్లా స్వామి, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దయనీయ స్థితిలో రాష్ట్రంలోని రైతాంగం

## ● జగన్‌పై మండిపడ్డ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



పొన్నూరు: జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, నిత్యావసర వస్తువుల ధరలు, అధిక పన్నులకు నిరసనగా పొన్నూరు నియోజకవర్గం కసుకుర్రు గ్రామ టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి టిడిపి మాత్రమే చేయగలదని, ఈ మూడేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమము నియోజకవర్గంలో చేపట్టలేదని, రాష్ట్రంలో రైతులు దయనీయ స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. ఎరువులు, పిండి కట్టలు కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని మళ్ళీ ధాన్యం అమ్మేందుకు ధాన్యం డబ్బులు జమ అయ్యేందుకు నిత్యం పోరాటం చేయాల్సిన దుస్థితి వచ్చిందని ఆక్షేపించారు. వ్యవసాయం నిలబడాలన్నా, రైతులు సంతోషంగా ఉండాలంటే టీడీపీ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పొన్నూరు టిడిపి పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండ్ల మూడి బాబురావు, మాదాల వెంకటేశ్వరావు, బొర్రు రామారావు, పఠాన్ అహ్మద్ ఖాన్, మోపర్తి స్టాలిన్, తెలుగు మహిళలు వెంకట శివమ్మ , విజయ లక్ష్మి, సామ్రాజ్యం, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మద్దతు దారులు పాల్గొన్నారు.

# చేతనైతే పేదలకు అన్నం పెట్టండి

## ● అన్నా క్యాంటీన్లు కూల్చడం దుర్మార్గం: పల్లా శ్రీనివాసు



గాజువాక: పేదవాడు ఆకలితో ఉండకూడదు అనే ఉద్దేశముతో నాడు రూ.5లకు పట్టెడు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌ను జగన్ రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టారని, తిరిగి టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నా క్యాంటీన్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ గాజువాకలో పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వనికి పేదలపై చిత్తశుద్ధి ఉంటే అన్నా కేంటిన్‌ల స్థానంలో రాజన్న కేంటిన్లు పెట్టి పేదలకు పట్టెడు అన్నం పెట్టాలన్నారు. అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్ళలో పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల మరియు మధ్యతరగతి వర్గాల ప్రజలపై దాడులు చేస్తూ పైశాచికమైన ఆనందాన్ని పొందుతున్నారని, రాష్ట్రంలో భయంకరమైన భయానిక వాతావరణాన్ని సృష్టించడం దుర్మార్గమన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజులలో ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బేషరతుగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీప్రసాదుల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ గంధం శ్రీనివాస్, 88వ వార్డు టిడిపి కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, రాష్ట్ర నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు,గాజువాక బీసీ విభాగం అధ్యక్షులు తమిరె శివప్రసాదరావు, కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ది అనంతలక్ష్మి, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు తమ్మిన విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి

## ● అరకులో టీడీపీ నేతల బాదుడే బాదుడు




అరకు: అరకు నియోజకవర్గం పెదబయలు మండలం సీతగుంట పంచాయితి పెదబయలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ త్రైసభు త్రినాథ్ అధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ త్రైసభు త్రినాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరచలపాలనా సాగిస్తోందని ఎక్కడ చూసినా అభివృద్ధి శూన్యమని గ్రామలలో అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని సీ.సీ రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గ్రామాలలో అకడమిక్ సీజనల్ కారణంగా గ్రామాలలో వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల గిరిజన ప్రాంతంలో అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అదే విధంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటే విధంగా ఉన్నాయని పెట్రోల్ డీజిల్ ధరలు పెరగటం వల్ల సామాన్య ప్రజలు బ్రతకాలని స్థితిలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని మళ్ళీ నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయదానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు త్రైసభూ త్రినాథ్,వార్డు మెంబర్ కిముడు తిరుపతి రావు, టీడీపీ నాయకులు సల్లంగి రవి కుమార్, పూజారి సత్యారావు, త్రైసభుపాత్రుడు, కిముడు తులమ్మ తదితరులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో వాగుతున్న పిచ్చి కుక్క కొడాలి నాని

## ● మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్



అమరావతి: తాగిన మైకంలో మాట్లాడుతున్న మంత్రి కొడాలి నానికి తన భవిష్యత్తు ఏంటో అర్థం కావడం లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహఖ కార్యదర్శి శిష్టా లోహిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారమే కొడాలి నాని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు విషయాన్ని పక్కదారి పట్టించేలా జగన్‌రెడ్డి ఆడిస్తున్నట్లుగా కొడాలి ఆడుతున్నారని అన్నారు. విజయవాడలో ఇటీవల బంగారం స్కామ్ వెలుగు చూసిన నేపథ్యంలో ఈ విషయాన్ని పక్కదరి పట్టించేందుకు జగన్ అండ్‌కో కొడాలి నానిని చంద్రబాబుపై ప్రయోగించారని అన్నారు. మూడు రాజధానులు ప్రజలే కావాలంటున్న కొడాలి నాని దమ్ముంటే గుడివాడలో రాజీనామా చేసి గెలచే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఈ సారి గుడివాడలో కార్పొరేటర్‌గా కూడా కొడాలి నాని గెలవలేడన్నారు. కొడాలి నానికి ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయం. మరో 2 ఏళ్ల తరువాత వైసీపీ ఓడిపోయాక జగన్ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలో కూడా ఉండడు, అప్పుడు కొడాలి నాని పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలి. కుక్క మొరిగితే కొండకు చేటా అన్నట్లు కొడాలి నాని చంద్రబాబు నాయుడు పై ఎన్ని విమర్శలు చేసినా చంద్రబాబు స్థాయి తగ్గదు, కొడాలి నాని స్థాయి పెరగదు. వైసీపీని, కొడాలి నాని ని ప్రజలు రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. కొడాలి నానిని గుడివాడ వీధుల్లో బట్టలిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కొడాలి నాని ఇప్పటికైనా తన నోరు అదుపులో పెట్టుకోవాలి. జగన్, కొడాలి నాని మరో జన్మ ఎత్తినా రాజధాని అమరావతిని అంగుళం కూడా కదల్చలేరని లోహిత్ వ్యాఖ్యానించారు.


నాడు-నేడు
మొత్తం ఫేక్
48 లక్షలు ఖర్చు పెట్టి చేసిన పనులు ఇవా?
పైకప్పు ఊడి పడి, విద్యార్థులు గాయపడ్డారు.
డొల్ల పనులు చేసి, డబ్బులు మింగేస్తారా?
ఊడి పడిన పాఠశాల పైకప్పు
ఇది తూర్పు గోదావరిలో
ఊడి పడిన పాఠశాల పైకప్పు